

# ప్రభుత్వ పాఠశాలల్లో పారదర్శకంగా డేటా నిర్వహణ

ముఖ గుర్తింపుతో విద్యార్థుల హాజరు

జిల్లాకు చేరిన ట్యాబ్‌లు

2లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 08, మే 2023 16 పేజీలు



# రేట్లు పెంచేశారు

వరి కోత యంత్రాలకు పెరిగిన డిమాండ్

అకాల వర్షాలను అవకాశంగా చేసుకుంటున్న యజమానులు

గంటకు రూ. 2500పైనే

నల్లగొండ టౌన్, ప్రభాతవార్త : అకాల వర్షాలను అవకాశంగా చేసుకుని వరి కోత యంత్రాల రేట్లను భారీగా పెంచేశారు. పంట కోత కోయని రైతులందరికీ ప్రస్తుతం ఒకేసారి మిషన్లు అవసరం అవుతున్నాయి. దీంతో వాహన యజమానులు ఎంత అడిగితే అంత ఇవ్వాల్సి వస్తుంది. వర్షాలకు నేల పచ్చిగా మారడంతో చైన్ మిషన్లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. ప్రాంతాన్ని బట్టి గంటకు రూ. 2500 నుండి 3500 వరకు రైతుల నుండి వసూలు చేస్తున్నారు. ఈ ఏడాది యాసంగి 4 లక్షల ఎకరాలకు పైగా వరిని సాగు చేశారు. ఫిబ్రవరిలోనే కొన్ని చోట్ల కోతలు ప్రారంభమయ్యాయి. ఇతర ప్రాంతాల నుండి కోత యంత్రాలు జిల్లాకు భారీ ఎత్తున వచ్చాయి. వర్షాలు కురవక ముందే గంటకు రూ. 1400 నుండి రూ. 1600 వరకు కిరాయి తీసుకున్నారు.

2లో..






# కారోబార్లకు కష్టాలు



గుండాల ప్రభాతవార్త : ఉన్నత చదువులు చదివి కొలువులు రాక ఏళ్ళ తరబడి నుంచి విధులు నిర్వహిస్తున్న కారోబార్లు వీధులను ఉడ్చాల్సిన దుస్థితి నెలకొన్నది. కారోబార్ అంటే గ్రామ పంచాయతీకి అల్ రౌండర్. ఇంటి పన్నులు, రికార్డుల నిర్వహణ, సమాచారం, జనన, మరణాల నమోదు, పథకాల అమలు, లబ్దిదారులు గుర్తింపు, తాగునీరు, పారిశుధ్యం, మురుగు నిర్వహణ, డ్రైవింగ్ వీధి దీపాలు, ఒకటేమిటి పంచాయతీ పరిధిలో దాదాపు 30కిపైగా విధులు నిర్వహిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రతీ గ్రామ పంచాయతీకి వీరు ఆరో ప్రాణం. అంతటి ప్రాధ్యానత ఉన్న కారోబార్‌కు కష్టాలు తప్పడం లేదు.

ఇప్పటికే సమ్మె నోటీసులను ఆయా జిల్లాలో పంచాయతీ అధికారులకు అందజేసి గత రెండు రోజులుగా సమ్మెను కొనసాగిస్తున్నారు. గ్రామ పంచాయతీలో వివిధ పనుల నిర్వహణకు స్థానికులను గతంలో కారోబార్లుగా నియమించుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో



2లో..




2లో...

# బదిలీల దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

కెజిబివి ఉపాధ్యాయుల పరస్పర బదిలీలు

ఈ నెల 9 దరఖాస్తులకు తుది గడువు

నడిగూడెం, ప్రభాతవార్త

కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ప్రభుత్వం పరస్పర బదిలీలకు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బదిలీల షెడ్యూల్ ప్రకటించడంతో శనివారం నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. రెండు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది ఆన్‌లైన్‌లో

# నేడు ప్రజావాణి నిర్వహించడం లేదు

: కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: అకాల వర్షాల కారణంగా అధికార యంత్రాంగం వరి ధాన్యం సేకరణ, కొనుగోళ్ళలో నిమగ్నమై నందున నేడు (మే 8వ తేది) సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఫిర్యాదు దారులు ఈవిషయం గమనించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.



# కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మె

## రేట్లు పెంచేశారు

**(మొదటి పేజీ తరువాయి..)**

చైన్ మిషన్‌కు రూ. 1700 నుండి రూ. 2 వేల వరకు వసూలు చేసేవారు. అయితే చాలా వరకు మిషన్లు వెనక్కి వెళ్లిపోయిఁయి. కొన్ని యంత్రాలు మాత్రమే అందుబాటులో ఉండడంతో వీటి కోసం రూతులు పోటీ పడుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఇంకా 20 శాతం దాకా పంట చేన్లలోనే ఉంది. ఇప్పటికే అకాల వర్షాలకు వడ్లు నేలరాలాయి. తద్వారా నష్టాల్లో కూరుకుపోయి రైతులు లబోదిబోమంటున్నారు. వానలు కొనసాగుతుండడంతో మిగిలిన కాస్తంత పంటనైనా దక్కించుకోవడానికి కోతకు సిద్ధమవుతున్నారు. కానీ కోత యంత్రాల యజమానులు రేట్లు పెంచడంతో రైతులు మరింత కుదేలవుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో అడిగినంత ఇచ్చి పంటను కోయిస్తున్నారు.

**గంటకు రూ. 2 వేల పైనే ఇచ్చా: శ్రీను**

మిషన్లు అందుబాటులో లేకపోవడంతో యజమానులు రేట్లు పెంచారు. గంటలకు రూ. 2 వేలు చెల్లించి రెండు రోజుల క్రితం పంట కోయించాను. ఇంకా మూడెకరాలు కోయించాల్సి ఉంది. అకాల వర్షాలతో నష్టపోతున్న రైతుల నుండి ఎక్కువ డబ్బులు తీసుకోవడం సరికాదు.

## కారోబార్లకు తప్పని కష్టాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

17 మండలాల పరిధిలోని 421 గ్రామపంచాయతీలు సుమారుగా 421 మంది కారోబార్లుగా విధులు నిర్వహిస్తున్నారు. 10 అక్టోబర్ 2019 నుంచి కారోబార్లు సైతం మల్టీపర్పస్ సేవల కింద విధులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇదిలా ఉండగా ఉదాహరణకు డిగ్రీ, ఆపైన చదివిన వారికి బిల్ కలెక్టర్ రికార్డుల నిర్వహణ వంటి పనులు కాకుండా డ్రైవింగ్, ఎలక్ట్రిషియన్, ప్లంబర్, సపాయి కార్మికులుగా విధులు నిర్వహిస్తూ గ్రామాల్లోని పారిశుద్ధ పనులను నిర్వహించక తప్పడం లేదు. గతంలో కారోబార్లు రికార్డుల నిర్వహన, బిల్లుల వసూలు, సమాచార సేకరణ వంటి రాతపనులు చూసేవారిని కారోబార్లుగా, మిగిలిన వారిని సిబ్బందిగా పిలిచేవారు. ఇదే క్రమంలో 2019లో ప్రభుత్వం జూనియర్ పంచాయతీ సెక్రటరీ(జేపీఎస్)లను నియమించుకుంది. అదే సమయంలో ప్రభుత్వం జీవో నెం.51 విడుదల చేసింది. దీని ప్రకారం గ్రామపంచాయతీలో పనిచేసే సిబ్బందిని మల్టీపర్పస్(ఎంపీడబ్ల్యూ)గా నామకరణం చేసింది. ఏ పనిచెబితే ఆ పని చేయాల్సి ఉంటుందని, అందుకు గ్రామపంచాయతీ కారోబార్ల నుంచి వ్యక్తిగత ఒప్పందాల అగ్రిమెంట్లు రాయించుకొని విదుల్లో కొనసాగిస్తున్నారు. ఒకప్పుడు వీరి వేతనం రూ.2వేలు నుంచి రూ.3వేలకు పనిచేసిన వీరికి జీఓ నెం.51 కారణంగా రూ.8,500 చొప్పున వేతనం ఇస్తున్నారు. ప్రతీ 500 మందికి ఒక కారోబార్ ఉండాలన్న నిబంధన తీవ్ర ప్రతికూలంగా మారింది. ప్రస్తుతం దాదాపుగా అన్ని గ్రామాల్లో కారోబార్లు జేపీఎస్‌లకు సహాయకులుగా వ్యవహరిస్తున్నారు. అలా కుదరని పక్షంలో జీవో 51 ప్రకారం డిగ్రీ, పీజీలు చదివినా సరే డ్రైవింగ్, ప్లంబింగ్, చివరికి సఫాయి కార్మికునిగా విధులు నిర్వహించక తప్పడం లేదు. దశాబ్దాలకాలం నుంచి సేవలందిస్తున్న తమకు ఎప్పటికైనా మంచి భవిష్యత్తు దక్కుతుందన్న ఆశతో విధులు నిర్వహిస్తున్నారు. గతంలో కారోబార్లుగా వ్యవహరించిన అందరినీ జేపీఎస్ సహాయకులుగా అధికారికంగా నియమించి, గ్రామపంచాయతీ కార్యదర్శి హోదా అనిపించి నెలకు రూ.21,500 వేతనం అందించాలని డిమాండ్ చేస్తూ సమ్మెలో కొనసాగుతున్నారు.

# బదిలీల దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

**(మొదటి పేజీ తరువాయి..)**

దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులు. 1 మే, 2023 నాటికి రెండు సంవత్సరాల సర్వీస్ పూర్తై ఉండాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పరస్పర బదిలీల ప్రక్రియ పూర్తి చేసేందుకు జిల్లా స్థాయిల్లో ఒక కమిటీని కూడా నియమించారు. చైర్‌పర్సన్‌గా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి సభ్యులుగా ఉంటారు. బదిలీల ప్ర క్రియ పూర్తిగావించే విషయంలో ఈ కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ చూపాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా, నిరుపేద బాలికల అభివృద్ధి నేపథ్యంలో 2004లో కెజిబివి పాఠశాలలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రారంభించింది. 6-10వ తరగతి వరకు బాలికలు ఈ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. ఒక్కొక్క పాఠశాలలో 200 మంది బాలికలను చేర్చుకోవాలని నిబంధనలు ఉన్నాయి. పూర్తి స్థాయి రెసిడెన్షియల్ పాఠశాలలు కావడంతో బాలికలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ వారి విద్యాభివృద్ధికి పాటుపడుతున్నారు. రాష్ట్రంలో 473 కెజిబివిలు ఉన్నాయి. వీటిల్లో పనిచేసే ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బందికి కూడా పరస్పర బదిలీలకు అవకాశం కల్పించారు. కొంత కాలంగా సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయులు ఆందోళన చేస్తున్నారు. ఏళ్ల తరబడి కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్నారు. సర్వీస్ క్రమబద్ధీకరించాలని పలుమార్లు ఆందోళనలు కూడా చేపట్టారు. నేటికీ ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించకపోవడంతో బదిలీలతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. శనివారం ఖాళీల వివరాలను విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. దీంతో ఉపాధ్యాయులు, నాన్‌టీచింగ్ సిబ్బంది ధరఖాస్తులు చేస్తున్నారు. ఈ నెల 6 నుండి 9వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకునే విధంగా ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించింది. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో స్పెషల్ ఆఫీసర్లు, కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్, పోస్టు గ్రాడ్యుయేట్ కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్, వ్యాయామ ఉపాధ్యాయులు, ఎఎన్ఎంలు, అకౌంటెంట్స్, అటెండర్లకు పరస్పర బదిలీలకు అవకాశం ఇచ్చారు. అయితే రెండేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారు ఖాళీలు ఉన్న చోట కోరుకోవచ్చు. అదే విధంగా పరస్పర బదిలీలకు ధరఖాస్తు చేసుకునే విధంగా గైడ్‌లైన్స్‌లో పేర్కొన్నారు. ఈ నెల 9 వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలి. 10, 11 తేదీల్లో ధరఖాస్తులను జిల్లా విద్యాశాఖ అధికారులకు అందజేయాలి. 12 నుండి 15 వరకు ధరఖాస్తుల పరిశీలన జరుగుతుంది. ఈ నెల 16న పాయింట్స్‌తో కూడిన జాబితాలను విడుదల చేస్తారు. 17 నుండి 19 వరకు అభ్యంతరాలను పరిశీలిస్తారు. 20న తుది జాబితా విడుదల చేస్తారు. 21, 22 తేదీల్లో వెబ్ ఆప్షన్స్, 23, 24న వెబ్ ఆప్షన్ల పరిశీలన జరుగుతుంది. 25, 26న కోరుకున్న పాఠశాలల కేటాయింపు, 27 నుండి 29 వరకు బదిలీల ఉత్తర్వులు జారీ చేస్తారు. ఉత్తర్వుల్లో పేరొ క్న్న షెడ్యూల్ ప్రకారం ఈ నెల 6న ప్రారంభమైన బదిలీల ప్రక్రియ 29న ముగియనుంది. ఏది ఏమైనప్పటికీ ఏళ్ల తరబడి బదిలీలకై ఎదురుచూస్తున్న కెజిబివిల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బందికి పరస్పర బదిలీలతో కొంత మేరకు ఉపశమనం పొందారు. ఒకే చోట కాకుండా వారు కోరుకున్న చోటుకు వెళ్లే అవకాశం కలుగుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా ప్రభుత్వం స్పందించి సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని, పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలను కూడా పెంచాలని పలువురు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పారదర్శకంగా డేటా నిర్వహణ

**నల్లగొండ టౌన్,ప్రభాతవార్త**

సర్కారు బడుల బలోపేతానికి ప్రభుత్వం కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. పాఠశాలల సమస్త సమాచారాన్ని సమగ్ర శిక్ష పోర్టల్‌లో పొందుపరిచేందుకు ట్యాబ్‌లను వినియోగించనున్నారు. గతంలో మొబైల్ ఫోన్ల ద్వారా ఈ సమాచారం ఆన్‌లైన్ చేయడం ఇబ్బందికరంగా మారడంతో ప్రభుత్వం ట్యాబ్‌లను పంపిణీ చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం విద్యార్థుల హాజరు రిజిస్టర్లలో నమోదు చేస్తుండగా ఉపాధ్యాయుల హాజరు బయోమెట్రిక్ విధానంలో నమోదు చేస్తున్నారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరును ఖచ్చితంగా తెలుసుకునేందుకు ఫేస్ రికగ్నైజేషన్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలుత ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో దీనిని అమలు చేయాలని సర్కార్ భావిస్తుంది. ఇందు కోసం 10- 165 మంది విద్యార్థులున్న బడులకు ఒక ట్యాబ్, విద్యార్థుల సంఖ్య 165 కంటే ఎక్కువ ఉంటే మరో ట్యాబ్‌ను అదనంగా ఇవ్వనున్నారు. త్వరలోనే హెచ్ఎంలకు అందజేసేందుకు యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది. వచ్చే విద్యా సంవత్సరం నుండే....

ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల హాజరులో వస్తున్న ఫిర్యాధుల నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరం నుండి ఫేషియల్ రికగ్నైజేషన్ విధానాన్ని అమలు చేయనుంది. ఈ విధానంలో పాఠశాల తరగతి గది నుండే విద్యార్థుల హాజరును ముఖ గుర్తింపులో నమోదు చేయాల్సి ఉంటుంది. పూర్తి స్థాయిలో వినియోగంలోకి రావడానికి ముందే టీచర్ల ఫోటోలను సెల్ఫీ ద్వారా తీసుకుని యాప్‌లో అప్‌లోడ్ చేసి వారి ఐడి నెంబర్, పనిచేస్తున్న పాఠశాల, దాని యుడైస్ కోడ్ నెంబర్ తదితర వివరాలన్నింటిని నమోదు చేయాలి. విద్యార్థుల ప్రవేశాలు. యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు, పాఠశాలల్లో మౌళిక వసతులు, ఫోటోలు, ఉపాధ్యాయుల నివేదికలు, విద్యార్థుల ఫోటోలను కూడా అప్‌లోడ్ చేస్తారు. చైల్డ్ ఇన్ఫో సమాచారం ట్యాబ్‌ల ద్వారా ఆన్‌లైన్ చేస్తారు. యూజర్ ఐడి, లాగిన్ పాస్‌వర్డ్, రీసెట్ చేసే అవకాశం కల్పించనున్నారు. ట్యాబ్‌లు అందుబాటులోకి వస్తే ఉపాధ్యాయులకు సైతం ఇబ్బందులు దూరం కానున్నాయి. పాఠశాల, విద్యార్థుల వివరాలను సమగ్ర శిక్ష పోర్టల్‌లో పొందుపర్చనున్నారు.

**జిల్లాకు 1000కు పైగా ట్యాబ్‌లు...**

జిల్లాకు 1000కు పైగా ట్యాబ్‌లు వచ్చాయి. జిల్లాలో 1000పైగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇంకా ఆయా పాఠశాలలకు ట్యాబ్‌లు చేర్చలేదు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి ట్యాబ్‌లు అందజేయనున్నారు. పాఠశాలల పున:ప్రారంభం నాడు పంపిణీ చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. జిల్లాకు వచ్చి ట్యాబ్‌లను జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో భద్రపరిచారు.

**పంపిణీ చేస్తాం: బొల్లారం భిక్షపతి, డీఈవో నల్లగొండ**



జిల్లాకు 1000 ట్యాబ్‌లు వచ్చాయి. ఇకపై విద్యార్థుల హాజరు పకడ్బందీగా ఉండనుంది. వీటిని త్వరలో ప్రధానోపాధ్యాయులకు అంద జేస్తాం. దీని అమలుపై ఉపాధ్యా యులకు ఒక రోజు శిక్షణ ఇస్తాం. ఈ ట్యాబ్‌లో తరగతుల వారీగా విద్యా ర్థుల ఫోటోలతో పాటు వివరాలను పొందు పరుస్తారు. మద్యాహ్న భోజన లెక్కలు కూడా పక్కాగా ఉంటాయి. డిజిటల్ భోదనకు కూడా వీటిని ఉపయోగించుకోవచ్చు.

## ఉచిత ప్రమాదబీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి

**- టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్**

*కొత్తగూడెం, మే 7 - ప్రభాతవార్త:*

ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రతీ కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పిలుపునిచ్చారు. రూ.40 లక్షల నుంచి రూ.62 లక్షల వరకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కోసం బ్యాంకు అకౌంట్లను కార్పోరేట్ శాలరీ అకౌంట్‌గా మార్పు చేసుకోవాలని డైరెక్టర్ (పా) ఇచ్చిన మాట మేరకు బీమా సౌకర్యం కల్పించినందుకు యాజమాన్యంకు, బానయంకు శాఖల వారికి అభినందనలు తెలిపారు. సింగరేణిలో పనిచేసే ప్రతీ కారిర్మకుడు వారి బానంయకు అకౌంట్లను కార్పోరేట్ శాలరీ అకౌంట్‌గా మార్చుకోవాలని, దీనిద్వారా రూ.40 నుంచి రూ.62 లక్షల వరకు ప్రమాద బీమా స్కీం ప్రయోజనాలు పొందే విధంగా సింగరేణి యాజమాన్యం బ్యాంకు అధికారులతో ఒప్పందం చేసుకోవడం జరిగిందని, ఈ అవకాశాన్ని ప్రతీ సింగరేణి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ జీతం పొరదుతున్న బ్యాంకుకు వెళ్లి తమ అకౌంట్‌ను కార్పోరేట్ శాలరీ అకౌంట్‌గా మార్చమని ఒక ధరఖాస్తు ఇస్తే సరిపోతుందని, బ్యాంకు వారు తక్షణమే మారుస్తారని వివరించారు. ఉచిత చెక్‌బుక్, తాత్కాలిక ఓవర్ డ్రాఫ్ట్, లాకర్స్ ఛార్జీలలో రాయితీలు, విదేశీ విద్య రుణంలో రాయితీ తదితర అనేక సౌకర్యాలు కూడా పొందవచ్చని అన్నారు. కార్మిక సంక్షేమం దృష్ట్యా యాజమాన్యం బానయంకు శాఖల వారితో చేసుకున్న చారిత్రాత్మక ఒప్పందంను హర్షిస్తూ కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ తరపున డైరెక్టర్ (పా) బలరాం, సింగరేణి యాజమాన్యంకు టీబీజీకేఎస్ అధినాయకత్వానికి, బ్యాంకు శాఖల వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మె

**నాగారం 07 ప్రభాతవార్త**




సర్వీస్ కాలం పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ ఔట్ సోర్సింగ్ ప్రతిపాదికన ఎంపికైన కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలని మొదలు పెట్టిన సమ్మె కొనసాగుతూ పదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు కొమ్ము అరుణ్ మాట్లాడుతూ పది రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమైన విషయమన్నారు. నేడు తెలంగాణ సాధించిందని అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు ఎనలేని కృషి ఉందని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చడంలో జాప్యం ఎందుకని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన కోరికలు నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు భవాని, సతీష్, శోభన్, వీరేందర్, శ్రీనివాస్, జిందగిరి, శివ, వెంకటేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# యువ సంఘర్షణ సభను జయప్రదం చేయండి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో ప్రియాంక గాంధీ యువ సంఘర్షణ సభ విజయవంతం చేయాలని ఆలేరు నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల మండలం పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, సర్పంచులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ, ఇతర నాయకులు కలిసి యువత డిక్లరేషన్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క యువతకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నీరు కార్చారని మండిపడ్డారు. దీనికోసం కేసీఆర్‌కు బుద్ధి చెప్పేందుకు యువతకు ధైర్యం నింపటానికి ప్రియాంక గాంధీ యువ డిక్లరేషన్ సందేశాన్ని తెలిపి నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ వస్తే భరోసా కల్పించడానికి ఈ యువ డిక్లరేషన్ సంఘర్షణ సభ నిర్వహించారు. కావున ఆలేరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ఈ యువ డిక్లరేషన్ సంఘర్షణ సభను విజయవంతం చేయాలని బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు.

## టిడిపిపార్టీకి రాటకొండ రాజీనామా

చింతపల్లి,7మే, ప్రభాతవార్త:



చింతపల్లి మండల పరిధి కుర్మేడు గ్రామ టిడిపి పార్టీ రాష్ట్ర నాయకులు రాటకొండ నరేంద్ర ప్రసాద్ ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం తెలిపారు. రాజీనామా పత్రాన్ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కి అందజేసినట్లు వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణల నేపధ్యంలో ప్రజలకు మరింత చేరువగా, గ్రామ, మండల, నియోజకవర్గ ప్రగతిలో భాగస్వామ్యం కావాలనే భావనతో ఆయన భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రాథమిక సభనయత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. టిడిపి పార్టీలో తనకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## విగ్రహాల ఆవిష్కరణ

చింతపల్లి,7మే, ప్రభాతవార్త:



కుర్మేడు గ్రామంలో ముత్యాలమ్మ దేవాలయ కమిటి ఛైర్మన్ కుంభం రాము తాత, నానమ్మ కి.శే.లు కుంభం రాములమ్మ, ,పెద్ద ఎల్లయ్య జ్ఞాపకార్థం తన వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన విగ్రహాలను ఆదివారం దేవరకొండ ఎమ్మెల్యే. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి ,నాయకులు టివిఎన్ రెడ్డి, నాయిని సుదీర్‌రెడ్డి, ఏడ్పుల గోవింద్ యాదవ్, కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్, పూల యాదయ్య, ఆందేకార్ అశోక్, నాదిరి రమేష్,బాదేపల్లి నీరంజన్, సిమ్మర్ల శ్రీనుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ దంపతుల ఆత్మహత్య

శాలిగౌరారం 07 ప్రభాతవార్త



ఆరోగ్యం సహకరించక వృద్ధ దంపతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలంలోని అడ్లూరు గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన చిలుకూరి నర్సయ్య(70) గత నాలుగు సంవత్సరాలుగా అనారోగ్యంతో మంచం పట్టాడు. అతని భార్య లక్ష్మమ్మ(60) గత మూడు నెలల క్రితం దయాలసిస్ సర్జరి జరిగింది. అప్పటి నుండి ఆరోగ్యం సహకరించకపోవడంతో భార్యభర్తలిద్దరు మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొని మరణించారని తెలిపారు. మృతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నారు.

# ధళితుడి ఇంటి స్థలంపై వ్యక్తుల దాడి

..ఆక్రమణలకు పాల్పడుతున్నారంటూ ఆవేధన

హైకోర్టు ఆర్డర్‌ను గౌరవించాలి

...ధళిత సంఘాల నాయకులు



దేవరకొండ,7మే, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ధళితులపై రోజురోజుకూ దాడులు పెరిగిపోతున్నాయని , అధికారుల నిర్లక్ష్యంతో అట్రాసిటిలు పక్కదారి పట్టించడంతో దాడులు జరుగుతున్నాయని ధళిత సంఘాల నాయకులు ఆవేధన వ్యక్తంచేశారు. ఆదివారం పట్టణంలోని స్థానిక క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఏపల్లి మండలం మేడారం గ్రామంలో బొడ్రాయి పేరుతో గెంటెల ధనమ్మ భర్త శేఖర్ ఇంటిపై కొంతమంది వ్యక్తులు కుట్ర పూరితంగా దాడి చేసి వారి ఆస్తులను ధ్వంసం చేశారని అన్నారు. స్థానిక సర్పంచ్ భర్త కాసాని ప్రభాకర్‌రెడ్డితో పాటు అక్కడున్న అధికారులు,అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు గత కొద్దిరోజులుగా బాధితుడి ఇంటిపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తుండటంతో వారు హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని అన్నారు. కోర్టు బాధితులకు అనుకూలంగా ఆర్డర్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా హైకోర్టు ఆర్డర్ కాపీని విడుదల చేశారు.1974నుండి వంశపారంపర్యంగా ఉన్న ధళితుడి సొంతభూమిని దౌర్జన్యంగా లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రశ్నించే ధళితులపై, మీడియాపై దాడులు చేస్తున్నవారిపై ,బాధితులకు అండగాఉంటూ న్యాయ పోరాటం చేస్తామని ధళిత సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల మహానాడు దేవరకొండ డివిజన్ అధ్యక్షులు ఏకుల సురేష్, అడ్వకేట్ మాతంగి సురేష్,మాల మహానాడు నల్లగొండ జిల్లా అధ్యక్షులు నూనె సురేష్, ఆంజనేయులు, బుర్రి వెంకన్న, బాధితులు ధనమ్మ,శేఖర్,రాములు,జ్యోతి ఉన్నారు.



## బిఆర్ఎస్ గ్రామశాఖ నూతన కమిటీ ఎన్నిక

శాలిగౌరారం 07 ప్రభాతవార్త

మండలంలో వల్లాల, ఇటుకులపహాడ్ గ్రామాలలో బిఆర్ఎస్ నూతన గ్రామశాఖ అధ్యక్షులను ఎన్నుకున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నూతన గ్రామశాఖ ఎన్నికల్లో వల్లాల గ్రామశాఖ అధ్యక్షుడిగా భూపతి సత్యనారాయణ, ఇటుకలపహాడ్ గ్రామశాఖ అధ్యక్షుడిగా అల్లి రామ్మోహన్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అయితగోని వెంకన్న గౌడ్ తెలిపారు.

## జాతీయస్థాయి కథల పోటీలు ప్రారంభం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

జాతీయ స్థాయి సాహితీ సంస్థ, ఉస్మానియా కవుల వేదిక, కళావేదిక, నిర్మల్ అంతర్జాతీయ సంస్థ సంయుక్తంగా జాతీయస్థాయి కథల పోటీలను నిర్వహిస్తుందని కవి, డాక్టర్ ఎల్మల రంజిత్ కుమార్ తెలిపారు. కథలు పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. కథ సరస్వతి పుత్రులు అనే పురస్కారం కూడా అంతర్జాలంలో అందించబడునని పేర్కొన్నారు. ఉత్తమమైన కథలను సమ దర్శిని పత్రికలో ప్రచురించబడునని, ఈ కథలు ఎ4లో పది పుటలు మించ రాదన్నారు. ఈ కథలలో వస్తువులు, పాత్రలు నిర్మల్ జిల్లాకు చెందినవి అయి ఉండాలని, నిర్మల్ ప్రాంతం, చరిత్ర, కోటలు, గొప్పతనం, సంస్కృతి, సాంప్రదాయాలు , కట్టు,బొట్టు వ్యక్తిత్వం, వీరత్వం వంటి అంశాలై ఉండాలన్నారు. కథలు పంపుటకు చివరి తేది 30 జూన్ 2023 వరకు ఉంటుందని, మరిన్ని వివరాలకు 9849808757 వాట్సప్ ద్వారా పంపవచ్చని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఎల్మల రంజిత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## భక్తజన సంద్రంగా.. అడెల్లి పోచమ్మ ఆలయ క్షేత్రం

సారంగాపూర్/ నిర్మల్ ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం అడెల్లి పోచమ్మ అమ్మవారి ఆలయం ఆదివారం రోజు భక్తజన సంద్రంగా మరింది. ఉదయం నుంచి భక్తులు అడ్డెల్లి పోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి నిర్మల్ జిల్లా నుంచే కాకుండా నిజామాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్ వివిధ జిల్లాలే కాకుండా మహారాష్ట్ర నుంచి సైతం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముందుగా ఆలయ ప్రాంగణంలోని కోనేరు నీటితో భక్తులు జల్లు స్నానాలు ఆచరించారు. అమ్మవారికి ప్రత్యేకంగా కుండల్లో బోనాలను వండి నైవేద్యం సమర్పించారు. భక్తులు అడెల్లి ఆలయానికి తరలిరావడంతో క్యూలైన్‌లో భక్తులు అరగంటపాటు వేచిఉండి అమ్మవారిని దర్శించుకున్నారు. అడెల్లి పోచమ్మ ఆలయ పరిసరాలు ఎటుచూసిన భక్తులతో నిండిపోయాయి. మే నెల మాసంలో అధికంగా ముహూర్తాలు ఉండడంతో భక్తులు పెద్ద ఎత్తున పండుగలు చేశారు. తర్వాత వచ్చే రోజుల ముహూర్తాలు లేకపోవడంతో ఆదివారం రోజు ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. కొందరు భక్తులు తమ చిన్నారులకు తలనీ లాలను సమర్పించి మొక్కులు తీర్చు సేవలందించారు.

## గజ్జలమ్మ ఆలయంలో భక్తుల పూజలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని ప్రజల ఇలవేల్పు అయిన శ్రీ గజ్జలమ్మ దేవి ఆలయంలో ఆదివారం రోజు ఆయా గ్రామాల భక్తులు ఆలయానికి తరలివచ్చి గజ్జలమ్మ, ముత్యాలమ్మ, అడెల్లి పోచమ్మ, మహాలక్ష్మి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు నగేష్ ఆధ్వర్యంలో గజేందర్ గురుస్వామి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, అలంకరణ, పల్లకి సేవ ఘనంగా పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు భక్తులు పొందారు. అమ్మవారి సేవకులు కడార్ల హరిప్రసాద్, చిప్ప సంజీవ్, ఎల్లమ్మల శంకర్, జుట్టు సుధాకర్, శశికళ, ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## విజయ పథంలో ముందుకు సాగుతున్న విజయడైరీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



జిల్లాలో రోజుకు 1,50,000 పాల సేకరణ లక్ష్యంగా ముద్ర ద్వారా పాడిపశువుల రుణా లకై ప్రణాళికబద్ధంగా ముందుకు పోతు న్నట్లు రాష్ట్ర దేవా దాయశాఖ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోనిఇ పాడిపరిశ్రమ పని తీరును జిల్లా విజయ డైరీ డిడి మధుసూదన్‌తో ఆదివారం మంత్రి చర్చించారు. ప్రస్తుతం జిల్లాలో రోజుకు 5000 లీటర్ల పాలసేకరణ జరుగుతుందన్నారు. జిల్లాలోని నిర్మల్, కడెం, భైంసాలలో ప్రస్తుతం శీతలీకరణ కేంద్రాలు నడుస్తున్నాయని, త్వరలో దేదామ, కల్లూర్‌లలో ప్రారంభిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో జిల్లా డెయిరీ కేంద్రంలో త్వరలో మినరల్ మిక్చర్ తయారీ కేంద్రం, పాల ప్యాకింగ్ కేంద్రం, దూడల పెంపకం లాంటి వినూత్న అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విజయ పాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్‌రావు, రమణరెడ్డి, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

మోతె, మే 7, (ప్రభాతవార్త):

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం మోతె మండలంలోని తుమ్మగూడెం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట, బొడ్రాయి ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బొడ్రాయి పండుగ నిర్వచనం అని, బొడ్రాయి అనేది గ్రామ దేవతలకు ప్రతినిధి అని ఊరి భౌగోళిక పరిమాణం, ఊరి నిర్మాణం పైన ప్రజలాంటిదరికీ అవగాహన కల్పించడం కోసమే ఈ పండుగ చేస్తారని ఊరిలోని వారంతా కలిసి ఐక్యమత్యంగా ఉండాలని ఊరి బాగు కోసం ప్రతి ఒక్కరు ఆలోచించాలనేది దీని వెనక ఉన్న ప్రధాన





ఆంతర్యం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆలయాలకు మహర్దశ వచ్చింది అని, సనాతన హిందూ దర్మరక్ష పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ విశేష కృషి చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం, పునర్నిర్మాణం కోసం టీఆర్ఎస్ సర్కారు కృషి చేస్తోందని, రాష్ట్రంలోని దేవాలయాలు సీఎం కేసీఆర్ కృషితో ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, మాజీ ఎంపీపీ అరె లింగారెడ్డి, సొసైటీ చైర్మన్ శ్రీదర్‌రెడ్డి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, ఆయా గ్రామాల సర్పంచులు నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గంగులు, టీఆర్ఎస్ నాయకులు కండక్టర్ వెంకన్న, పల్లు మల్సూర్, పెరుగు మహేస్, శంకర్‌నాయక్, ఉపేందర్, మద్ది సుధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బొజ్జ గుల్ల శ్రీను, ఉపేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులు అందజేత



ఆలేరు, మే 7, (ప్రభాతవార్త):

ఆలేరు మున్సిపల్ పరిధిలో 6వ వార్డు బహదూర్ పేటలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు ఆధ్వర్యంలో ఖమ్మంపల్లి లక్ష్మీ, ముద్దపాక విజయ, రాయపురం పూలమ్మ తదితరులు లబ్దిదారులకు ఆదివారం రోజున కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వస్పరి బాలయ్య, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ కుళ్ల వెంకటేశ్, వస్పరి మల్లేశం, శివకుమార్, యూత్ అధ్యక్షులు పల్లె మహేష్, సంగి నాగరాజు, కుళ్ల శ్రీనివాస్, వస్పరి నర్సయ్య, స్వామి, దొంతుల రాములు, సుధాకర్, సతీష్, నరేష్, ఎండీ ఫయాజ్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, పల్లె బుబయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ది కోసమే బీజేపీ నిరాహార దీక్షలు

## బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్

ఆలేరు, మే 7, (ప్రభాతవార్త):

ఆలేరు మున్సిపల్ పరిధిలోని అండర్‌పాస్ నిర్మాణం కోసం చేపట్టే బీజేపీ పార్టీ చేసే దీక్ష రాజకీయ లబ్ది కోసమే ఆలేరు బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అన్నారు. ఆదివారం రోజున స్థానిక పట్టణ కేంద్రంలో పాల సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నాయకులు ఎమ్మెల్యే క్యాంపును ముట్టడించడం హాస్యపదమైన విషయమని అన్నారు. అండర్ పాస్‌లో ఇల్లు కోల్పోయిన లబ్దిదారులకు వారి వారి ఖాతాలోను డబ్బులు జమ చేశారని, ఇల్లు కోల్పోయిన లబ్దిదారులకు ప్లాట్లు కూడా అందజేశామని చెప్పారు. రాజకీయంగా ఎమ్మెల్యేను ఎదురుకోలేకపోవడంతో రాజీనామా చేయడం అనడం తగదని విమర్శించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణకు కాళేశ్వరం జాతీయ హోదాను, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని నిమ్స్‌గా ఉన్న ఎయిమ్స్ కొన్ని సంవత్సరాలుగా పేద ప్రజలకు అందుబాటులో ఉండడం



లేదని అందుకు కిషన్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ బేతి రాములు, పట్టణ మాజీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, దాసి సంతోష్, జెల్లీ నర్సింహులు, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, ముదిగొండ శ్రీకాంత్, రమణారెడ్డి, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, మూర్చాల రమణారెడ్డి, ఎండి ఫయాజ్, జమాల్, టింకు, బింగి సంతోష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ఇద్రిస్ అలీకి ఘనంగా సన్మానం



ఆలేరు, మే 7, (ప్రభాతవార్త):

ఆలేరు మున్సిపల్ పరిధిలోని చక్కటి విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ఇద్రిస్ అలీ బదిలీపై వెళ్తున్న క్రమంలో ఆదివారం రోజున బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మొరిగాడి వెంకటేష్, దాసి సంతోష్, చింతకింది మురళి, సారాబ్ సంతోష్, రమణారెడ్డి, అంజన్‌కుమార్, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, జెల్లీ నర్సింహులు, ఎస్కే మహమ్మద్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, పాశికంటి శ్రీనివాస్, ఎండీ ఫయాజ్, ముదిగొండ శ్రీకాంత్, బింగి సంతోష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉత్సవాలు

పెన్‌పహాడ్, మే 7, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని లింగాల గ్రామంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే ఉత్సవాలను ఆదివారం సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ పాల్గొని ఎర్రజెండా ఎగరవేసి మాట్లాడుతూ 1886వ సంవత్సరంలో 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా 8 గంటల పని దినాలు కావాలని నాడు అమెరికాలోని చికాగో నగరంలో యాజమాన్యానికి వ్యతిరేకంగా సమ్మె చేసి రక్తం చిందించి కార్మికులు ఐక్యంగా పోరాడి ప్రాణ త్యాగం చేసి 8 గంటల పని విధానాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. మేడే సందర్భంగా పార్టీ జెండాలను ఎగరవేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు రణపంగ బుచ్చి రాములు, ఎస్కే అబ్బూరు, మాజీ ఉపసర్పంచులు రణపంగ సాలయ్య, మామిడి బిక్షం, గ్రామ నాయకులు,



బట్టిపల్లి ముత్తయ్య, లొడంగి మధు, రణపంగ అనీలు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## లచ్చయ్య మృతి పార్టీకి తీరనిలోటు



పెన్‌పహాడ్, మే 7, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క లచ్చయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం రాష్ట్ర ఉన్నత విద్యమండలి సభ్యులు, రాజకీయ విశ్లేషకులు ఒంటెద్దు నర్సింహారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లచ్చయ్య లేని లోటు కుటుంబానికి తీరని లోటన్నారు. కుటుంబానికి ప్రగాడ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగందర్, గ్రామ సర్పంచ్ దనియాకుల కోటమ్మ, సత్యనారాయణ, రాచూరి ప్రతాప్, కాసరాబాద ఎంపీటీసీ నాగమ్మ సైదులు, అనంతారం మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవియాదవ్ పాల్గొన్నారు.

# బలహీనవర్గాల సంక్షేమమే ఏకే పౌండేషన్ లక్ష్యం

తిరుమలగిరి సాగర్, మే 7, (ప్రభాతవార్త):

బలహీనవర్గాల సంక్షేమమే ఏకే పౌండేషన్ లక్ష్యమని పౌండేషన్ చైర్మన్ అనిల్‌కుమార్ అన్నారు. గురువారం తిరుమలగిరి సాగర్ మండలం రాజవరం గ్రామానికి చెందిన లింగాల నాగార్జునకి ట్రై సైకిల్‌ను పౌండేషన్ చైర్మన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు సేవలు అందించడం కోసమే ఏకే పౌండేషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి నిరుపేదలకు విద్య, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడమే తన ముఖ్య ఉద్దేశ్యమని, అందులో భాగంగానే పౌండేషన్ ద్వారా స్టడీ మెటీరియల్‌ను, జాబ్ మేళా, ప్రభుత్వ



పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఏకే పౌండేషన్ సేవలను మరింతగా విస్తృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పోలేపల్లి అంజి, దండే గాలయ్యయాదవ్, అనిల్‌కుమార్, అంజనేయులు, గురువయ్య, మేకల శివ, మధు, కళాకారుడు పోలేపల్లి అంజి, వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

## ప్రియాంక గాంధీ సభను జయప్రదం చేయండి

తిరుమలగిరి 07 (ప్రభాతవార్త)

హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నిర్వహిస్తునంన నిరుద్యోగ నిరసన ర్యాలీ సభను విజయవంతం చేయాలని తిరుమలగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.నరేష్ అన్నారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి హజరవుతున్న సభకు తిరుమలగిరి మండలం నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఆదివారం నాడు ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిదేండ్ల కాలంలో నిరుద్యోగులను మోసం చేస్తుందని ఆయన కోరారు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## బతుకమ్మ చీరలు వడ్లపై కప్పడానికి అవసరమచ్చాయి

తిరుమలగిరి 07 (ప్రభాతవార్త)

మండలంలోని ఐకెపి కేంద్రం వద్ద ప్రభుత్వం ఆడపడుచు బతుకమ్మ పండుగ కానుకగా బహుకరించిన బతుకమ్మ చీరలు రైతులు వడ్లపై



కప్పుకుంటున్నారు. ఆ చీరలను కట్టుకోవడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో ఆకాల వర్షాలకు వడ్లపై కప్పుకోవడానికి అవసరం వస్తున్నాయని రైతులు తెలిపారు.

# విద్యుత్ ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలి




కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :

విద్యుత్ ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు. ఆదివారం కాగజ్‌నగర్ మండలంలోని జంబుగ సబ్ స్టేషన్‌లో విద్యుత్ వినియోగదారులకు, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు తగు బాధ్యతలు పాటిస్తేనే ప్రమాదాలను నివారణ సాధ్యమవుతుందని అన్నారు. కార్మికులు భద్రత సూత్రాలు పాటిస్తూ పనిచేయాలని, ఎర్త్ రాళ్ల తప్పనిసరిగా వాడాలని సూచించారు. ఎక్కడైనా కరెంటు వైర్లు తెగిన వెంటనే సంబంధిత సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. అనంతరం ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో విద్యుత్‌శాఖ ఏడీఈ శ్రీనివాస్, ఏఈ జగన్ మోహన్, జెఎల్ఎం వెంకటేష్, విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెలలో రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్‌పోటీలు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ చాంపియన్‌షిప్ 2023 పోటీలను నిర్వహించనున్నట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా చెస్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా ఏకంద్రంలోని జడ్పి చైర్మన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కులను వారి వారి నివాసంలో అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జూన్ 9 నుండి 11వ తేదీలలో



గోలేటిలో జరిగే స్టేట్ లెవల్ (33జిల్లాలు) ఓపెన్ చెస్ ఛాంపియన్ షిప్-2023 పోటీలకు హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రికలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోట సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సంపత్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాస్‌రావు, జిల్లా ఉపాధ్యాక్షులు భోగే ఉపేందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పోటు శ్రీధర్‌రెడ్డి, ఈసి సభ్యులు మియాపురం తిరుపతి ఉన్నారు.

## బాధితులను పరామర్శించిన ఎంపీపీ

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



ఆసిఫాబాద్ మండలంలోని గొల్లగూడలో జరిగిన గొడ్డలి దాడిలో గాయపడిన పోషక్కను ఎంపీపీ మల్లికార్జున్ పరామర్శించారు. ఆదివారం మంచిర్యాల ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు ఎంపీపీ కలిశారు. సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకుని బాధితురాలికి ధైర్యం చెప్పారు. అనంతరం మండలంలోని ఏఈఓగా పనిచేస్తున్న చిరంజీవి ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స పొందుతుండగా ఆయనను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట రుకుం ప్రహ్లాద్, సింగిల్ విండో చైర్మన్ గడ్డల సురేష్,మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డల శంకర్ రుకుం ప్రసాద్, బి. మధూకర్ ఉన్నారు.

## పోటెత్తిన కళ్లేపల్లి

దామరచర్ల మే 7 ప్రభాతవార్త

మండలంలోని కళే ్లపలి ్ల గ్రామంలో గిరిజనుల ఆరాధ్యదైవంగా ప్రసిద్ధిచెందిన కళ్లేపల్లి బంగారు మైసమ్మ జాతర సందర్భంగా ఆదివారం రెండు తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ప్రతి రెండేళ్లకొకసారి ఆనవాయితీగా జరిగే జాతరకు గిరిజన సాంప్రదాయబద్ధంగా, హిందు సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగే జాతరలో ఆదివారం అత్యంత కీలకం కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు తండోపతండాలుగా తరలివచా ్చరు. కోరిన కోర్కెలు నెరవేరిన భక్తులు అమ్మవారికి బోనాలు,మొక్కులుచెల్లించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు నాయకులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి ఆధ్వర్యంలో నూతన చైర్మన్ బాష్యనాయక్ పర్యవేక్షణ లో భక్తులకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

## భరోసా సభకు తరలి వెళ్లిన బీఎస్పి నాయకులు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



హైదరాబాద్‌లోని సరూర్నగర్ గ్రౌండ్లో జరగనున్న బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ భరోసా సభకు ఆదిలాబాద్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం నుండి ఆ పార్టీ నియోజకవర్గ అభ్యక్షుడు భుఖ్య రాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. ఈ భరోసా సభకు ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షురాలు మాయవతి హాజరుకానున్నారని ఆయన తెలిపారు నియోజకవర్గం నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో వెళ్లాలని ఆయన తెలిపారు.

## బిఎస్‌పి గెలుపుతోనే అన్ని వర్గాల అభివృద్ధి

నెల్లికుదురు, మే 7, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో జాతీయ అధ్యక్షురాలు, ఉత్తం ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి నేతృత్వంలోని బిఎస్‌పి పార్టీ గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సాద్యమౌతుందని బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళరించి, బిఎస్పి తెలంగాణ భరోసా సభకు నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...హైద్రాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో బిఎస్‌పి పార్టీ సమావేశానికి సహోదరి మాయావతి వస్తున్నారన్నారు. కేసిఆర్ ప్రభుత్వం పూర్తిగా లీకేజీ ప్రభుత్వంగా మారిందన్నారు. నాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకోసం మాయావతి 36 మంది ఎంపిలతో పూర్తి మద్దతు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఎస్‌పి నాయకులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణి

కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :




కాగజ్‌నగర్ మున్సిపల్ కౌన్సిలర్ స్వీర్గీయ జానిమియా 2వ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుమారులు ఎండి హబీబ్, జాకీర్, జావీద్, జహీర్‌లు ఆదివారం పట్టణంలోని ఎల్లాగౌడ్ ప్రభుత్వ ఆసుపత్రి, విజేత ఆసుపత్రిలో రోగులకు పండ్లు, శీతలపానియాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు సిద్దిక్, కౌన్సిలర్ మినాజ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు సుబాన్, కోనేరు ఫణి, నాయకులు, సంజీవ కాలనీ వార్డు యూత్ సభ్యులు, వార్డు సభ్యులు, ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామారాజు 99వ వర్దంతి వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ కెరటం అల్లూరి సీతారామారాజు 99వ వర్ధంతి వేలుకల సందర్భంగా నిర్మల్ పట్టణంలోని గాజుల్‌పేట్ బాబ్జీ భవన్‌లో అల్లూరి సీతారామారాజు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి కె.రాజన్న మాట్లాడుతూ 1897 జూలై 4వ తేదిన విశాకపట్నంలో జన్మించిన అల్లూరి బ్రిటీష్ పాలకు గుండెల్లో గుణపం అయిండని ఆయన అన్నారు. బ్రిటీష్ పాలకుల కాలంలో 1922 ఆగష్టు చింతపల్లి పోలీస్‌స్టేషన్‌పై దాడిచేసి భారీగా ఆయుధాలు సేకరించి, మన్యం ప్రజలను వీరులుగా తీర్చిదిద్ది బ్రిటీష్ వారికి కునుకు లేకుండా చేశాడని అన్నారు. దీనిని చూడలేక 1924 మే 6వ తేదిన అల్లూరిని చింత చెట్టుకు కట్టేసి బ్రిటీష్ వారు కాల్చి చంపారన్నారు. ఆయనను చంపారు కాని ఆయన ఆశయాలను ఇంకా బ్రతికే ఉన్నాయన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు అవుతున్న అధికారం మారింది గాని ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. అడవి నుంచి ఆదివాసిలను దూరం చేసే కుట్ర పాలక ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములకు హక్కుపత్రాలు ఇవ్వకుండా ఆదివాసీలను అణగదొక్కే చర్యలకు పాల్పడుతున్నారన్నారు. అదాని, అంబానీ లాంటి పారిశ్రామిక వేత్తలకు కృత్రిమ నష్టాన్ని సృష్టించి బ్యాంకు రుణాలు వేలకోట్లు మాఫీ చేస్తున్నారన్నారు. ఆదివాసిల అభివృద్ధి, హక్కులు సాధించుకున్నే రోజే అల్లూరికి నిజమైన ఘన నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, కిషన్, గణేష్, సంతోష్, రషీద్‌ఖాన్, మక్కజి, తదితరులు పాల్గొన్నారు.

# యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలని సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

*నకిరేకల్, మే07, ప్రభాతవార్త:*

నేడు హైదరాబాద్ సరూర్ నగర్‌లో టిసిసిసి ఆధ్వర్యంలో జరగబోయే యువ సంఘర్షణ సభకు విజయవంతం చేయాలని సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన నకిరేకల్ నియోజకవర్గ సమన్వయకర్త మ(్రి నిరంజన్ రెడ్డి మరియు నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ కట్టంగూర్ మండల కేంద్రంలో నేడు మధ్యాహ్నం 3గంటలకు హైదరాబాద్‌లోని సరూర్ నగర్ గ్రౌండ్లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ పాల్గొంటున్న యువ సంఘర్షణ సభ టిపిసి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసింది పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలోని రామన్నపేట చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి మండలాల నుండి విద్యార్థులు నిరుద్యోగ యువత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళా కార్యకర్తలు మహిళా నాయకురాలు భారీ ఎత్తున సభకు తరలివచ్చి నిరుద్యోగుల్ని విద్యార్థుల్ని వంచిస్తూ మోసం చేస్తున్న బిఆర్‌ఎస్



ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ పోరాటానికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని యువ సంఘర్షణ సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించి నియోజకవర్గం ప్రజానీకానికి సభను విజయవంతం చేయాలని నకిరేకల్ నియోజకవర్గ సమన్వయ కర్త మ(్రి నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జి దైద రవీందర్ కోరారు. కేతేపల్లి సింగిల్ విండో చైర్మన్ బొళ్ల వెంకట్‌రెడ్డి, కేతేపల్లి యంపిపి పెరుమాళ్ళ శేఖర్, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి సాగర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాద లింగస్వామిగౌడ్, బొల్లేపల్లి ఎంపిటిసి వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కట్టంగూర్ పట్టణ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, రెడ్డిపల్లి స్వామి, కట్టంగూర్ మండల కార్యదర్శి చెరుకు సైదులు, యూత్ కాంగ్రెస్ నాయకులు బండారు ఆనంద్, ఎండి యూసుఫ్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, వంటెపాక నక్షత్, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకుంటున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

*నకిరేకల్, మే07, ప్రభాతవార్త:*



కూరెళ్ళ చంద్రకళ నల్లగొండ పాత బస్తీ ఒంటిమిట్ట దగ్గరలో కిరాయి ఇంట్లో నివాసం ఉంటు జీవనం సాగిస్తున్నారు. భర్త 24 సంవత్సరాల క్రితమే మరణించాడు. నిరుపేద కుటుంబం కూతురు సరస్వతి ప్లీహం, కాలేయం వ్యాధితో బాధపడుతున్నది. ఆపరేషన్ చేయించుకోవడానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని ఈరోజు నకిరేకల్‌కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు వారి ఇంటికి వెళ్ళి రూ. 10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, గుండ్ల సైదులు, నర్సింహ్మా, సాయి శివ, కిరణ్, రాజేశ్వరి పాల్గొన్నారు. సరస్వతి లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్‌కి ధన్యవాదాలు తెలిపారు.

# బీజేపీ విశ్వబ్రాహ్మణ సెల్ జిల్లా కన్వీనర్‌గా బాలాచారి నియామకం

*భువనగిరి ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ విశ్వబ్రహ్మణ(విశ్వకర్మ) సెల్ జిల్లా కన్వీనర్‌గా జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి బాలాచారిని ఆ పార్టీ తెలంగాణ విశ్వకర్మ సెల్ కన్వీనర్ పూసల బ్రహ్మచారి నియమించారు. ఈ సందర్భంగా బాలచారి మాట్లాడుతూ.. ప్రధానీ నరేంద్రమోడీ విశ్వకర్మీయులందరికీ తొలిసారి సహాయ ప్యాకేజీ ప్రాథేయకంగా ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ సహాయ ప్యాకేజీని పీఎం విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ అనే కొత్త పథకం ద్వారా విశ్వా బ్రహ్మణులను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మలకు కృత బ్రహ్మణులను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. విశ్వబ్రహ్మణ విశ్వకర్మలకు కృత నిశ్చయంతో నిస్వార్థంగా పనిచేస్తానని, ప్రతి ఒక్కరికి అందుబాటులో అండగా ఉండి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ కౌశల్ యోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. సమాజంలోని సబ్బండ వర్గాలకు అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరి సంక్షేమం కొరుకునే వారిని గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జాతి సంక్షేమం కోసం ప్రతి విశ్వబ్రహ్మణుడు రాజకీయాలకతీతంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

# ఘనంగా సుదర్శన హోమం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ యువ నాయకుడు గట్టు తేజస్వి నిఖిల్ గృహంలో ఆదివారం సుదర్శన హోమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ, పుణ్యావాచనం, నూతన గృహప్రవేశం అనంతరం సుదర్శన హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసిబి చైర్మన్, టేస్కాబ్ రాష్ట్ర వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచులు వెన్నుకుచి రామ్మోహన్, శర్మ నాగారం మహేందర్, ఇమ్మడి మల్లప్ప, రామావత్ మంజుల మహేందర్, ఉపసర్పంచ్ సీతరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దు నాయక్, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నకిరేకల్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నూతన కార్యవర్గం

*నకిరేకల్, మే07, ప్రభాతవార్త:*



నకిరేకల్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నూతన కార్యవర్గం ఆదివారం రోజున ఎన్నుకోవడం జరిగింది. చైర్మన్ కోటగిరి శ్రీనివాస్, శాశ్వత గౌరవ అధ్యక్షులు గజ్జల సూర్య ప్రకాశ్‌రావు, ఉపాధ్యక్షుడు వీరవెల్లి రఘునాథ్, ప్రధాన కార్యదర్శి చందా కృష్ణయ్య, కోశాదికారి గర్రె శ్రీనివాసులు, ధర్మకర్తలు గుర్రం అంతయ్య, కందాల నారాయణరెడ్డి, శివకోటి ఆంజనేయులు గుప్తా, కందగట్ల వెంకటేశ్వర్లు, బచ్చు హనుమంతు, పబ్బతి వెంకన్న, గజ్జల హనుమాన్, శివరామకృష్ణ, కోటగిరి శ్రీనివాసులు (పివిసి), కందగట్ల సంతోష్ ఎన్నికయ్యారు.

# సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*తుంగతుర్తి 07 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామ సర్పంచ్ మామిడి వెంకన్న తండ్రి మామిడి శ్రీరాములు ఇటీవల అనాకోగ్యంతో మరణించడంతో ఆదివారం స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ సర్పంచ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ మేరకు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సింగారం తండా గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ ఎస్‌టి సెల్ మండల నాయకులు పాతులోతు లాల్‌సింగ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సాయంగా రూ.25000 ఆర్థికసాయం అంతజేసి వారి కుటుంబ సభ్యులకు నా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, సర్పంచ్ మామిడి వెంకన్న, నాయకులు గుండగాని రాములు, పులుసు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సేవలు గుర్తించి జీతాలు పెంపు

## కార్మికులతోపాటు యావత్తు కార్మికలోకం హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం

*నకిరేకల్, మే07, ప్రభాతవార్త:*

నకిరేకల్‌లో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ అండ్ కార్పొరేషన్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల సేవలు గుర్తించి జీతాలు పెంచిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కి సహకరించిన మున్సిపల్ శాఖామాత్యులు కేటిఆర్‌కి తెలంగాణ విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డికి మరియు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకి బిఆర్‌టియు మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ పాలాభిషేకం



చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1లక్షకు పైచిలుకు పారిశుధ్య కార్మికులకు రూ. 1000లు పెంచి రాష్ట్ర అభివృద్ధిలో పట్టణ ప్రగతిలో కార్మికుల సేవలను గుర్తించిన మనస్సున్న మారాజు, కార్మికుల పక్షపాతి తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్‌కి సహకరించిన మున్సిపల్ శాఖామాత్యులు కేటిఆర్‌కి తెలంగాణ విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డికి మరియు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకి నకిరేకల్ మున్సిపల్ కార్మికులతోపాటు యావత్తు కార్మికలోకం హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో నకిరేకల్ బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, కౌన్సిలర్స్ రాచకొండ సునీల్ ఘర్షకోటిసైదులు, నకిరేకల్ బిఆర్‌టియు మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు వంటెపాక కృష్ణయ్య, ప్రధానకార్యదర్శి బట్టు యాదయ్య, నకిరేకల్ పట్టణ బిఆర్‌టియు అధ్యక్షులు వట్టెడి పాండు, వంటెపాక కొండయ్య, పివిఆర్ పరమేష్, సావిత్రమ్మ, దేవకమ్మ, కలమ్మ, యాదమ్మ, కౌసల్య, కదిరే సైదులు, జవాస్‌శ్రీను, జిల్లా మహేష్, కెపాండు, కె. సతీష్,ఏ కొండయ్య మరియు మున్సిపల్ పారిశుద్య కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

# రాఘవులు జీవితం స్ఫూర్తి దాయకం

**-రాఘవులు స్మారక కమ్యూనిటీ హాల్ రూ.5లక్షలు నిధులు మంజూరు**

**-ఎంపీ బడుగుల లింగయ్య**



*మోత్కూరు, ప్రభాతవార్త :*

సమాచార హక్కు చట్టం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లు తండ్రి వర్రే రాఘవులు స్మారక బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎంపీ బడుగుల లింగయ్య ప్రకటించారు. ఆదివారం రాఘవులు ద్వితీయ వర్ధంతి సందర్భంగా సదర్శాపురంలో రాఘవులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ మాట్లాడుతూ .. రాఘవులు జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా, సౌమ్యుడిగా రాఘవులు ఎంతోమంది విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దారని, తన పిల్లలకు ఉన్నత విద్య అందించి అందరిని డాక్టరేట్లు పొందేలా, ఉత్తమ క్రమశిక్షణతో పెంచారని అన్నారు. మారుమూల ప్రాంతమైన సదర్శాపూర్ పేరు డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లు సమాచార హక్కు చట్టం ప్రధాన కమీషనర్గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనే ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. ఊరి అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల కోసం పనిచేస్తున్న వర్రే కుటుంబం ఆదర్శనీయమని అన్నారు. అనంతరం డా.వర్రే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. నాన్న పేరు మీద ఏర్పాటు చేసిన వీఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రతిబ కలిగిన నిరుపేద విద్యార్థులకు రూ.5వేలు, అదేవిధంగా గ్రామస్తుల కోరం మేరకు వర్రె కుటుంబసభ్యుల సౌజన్యంతో రూ.1,50,000లతో గ్రామంలోని శివాలయాన్ని పునఃరుద్ధరించి శివలింగం ప్రతిష్టించనున్నట్లు తెలిపారు. ఈ వర్ధంతి సభా కార్యక్రమంలో సర్పంచ్ కవితా శ్రీనివాస్, వర్రె కుటుంబ సభ్యులు, కుమారులు, కోడళ్ళు, కూతురు, అల్లుడు, గ్రామస్తులు, రాఘవులు అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టు ఉప్పల రమేష్‌కు ఘనసన్మానం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట ప్రభుత్వ పాఠశాలలో 1977-78 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్సి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం హైదరాబాద్ రామంతపూర్లోని హోటల్ స్వాగత్ గ్రాండ్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా హాజరైన రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్‌ను శాలువా పూలమాలతో సత్కరించారు. 70 మందికి గాను 60 మంది ఈ కార్యక్రమంలో పాల్గొనగా మొదటగా గురువులకు వేదికపైకి పూలు చల్లుతూ స్వాగతం పలికారు. చదువుల తల్లి శ్రీ సర్వసతి చిత్రపటం వద్ద గురువులచే జ్యోతి ప్రజ్వలన చేయించారు. అనంతరం మరణించిన గురువులు తోటి స్నేహితులకు సంతాపం తెలిపి మౌనం పాటించారు. అనంతరం తన కుటుంబ సభ్యులతో వచ్చి ఒక్కొక్కరుగా పరిచయం చేసుకొని తాము చేస్తున్న వృత్తిని వివరిస్తూ కన్న తల్లిదండ్రులను, గరువులను, స్వగ్రామాన్ని, స్నేహితులను గొప్పవారుగా చెబుతూ వారి ఉపన్యాసం కొనసాగించారు. అనంతరం హాజరైన గురువులకు పాదాభివందనాలు చేస్తూ పూలమాలలు, శాలువలు, జ్ఞాపికలతో సత్కరించారు. గురువుల ఉపన్యాసాలు శ్రద్ధగా విని చప్పట్లతో వారికి అభినందనలు తెలిపారు. కుటుంబ సభ్యులతో ఒకరికి ఒకరు పరిచయం చేసుకొని సోషల్ మీడియాలో ఒక గ్రూప్ క్రియేట్ చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు తమ వంతు బాధ్యతగా సహకరిస్తామని విద్యార్థులు ప్రకటించారు. అనంతరం అందరూ కలిసి సామూమికంగా భోజనాలు చేశారు. కార్యక్రమాన్ని నిర్వహించిన, ప్రోత్సహించిన, పాల్గొన్న వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురువలు రాపోలు రామచంద్రారెడ్డి, బొందుగుల శేశారెడ్డి, రెబల్లి కృష్ణమూర్తి గుప్త, విరువంటి గోపాల కృష్ణయ్య, జె.అంజిరెడ్డి, సి.పుల్లయ్య, ఆర్.భద్రారెడ్డి, సి.భగవాన్‌రెడ్డి, ప్రస్తుత బాలుర బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్‌రెడ్డి, మల్లెమాల, పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం మోదీ సర్కార్‌ను గద్దె దింపాలి

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ**

*భువనగిరి ప్రభాతవార్త:*

ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం మేడే స్ఫూర్తితో వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాల్లో భాగంగా సీపీఎం జెండాను గ్రామ సిపిఎం సీనియర్ నాయకులు రాసాల వెంకటేష్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కొండమడుగు నర్సింహ పాల్గొని మాట్లాడుతూ.. దేవా ఐక్యతకు విఘాతం కలిగించే మతోన్మాదా కార్మిక వర్గ వ్యతిరేక మోడీ ప్రభుత్వాన్ని వచ్చే ఏడాది జరిగే సార్వత్రి ఎన్నికల్లో గద్ద దింపాలని పిలుపునిచ్చారు. కార్మికుల, ప్రజల బాగు కోసం, సంక్షేమం కోసం, కొత్త హక్కుల కోసం కొట్లాడిసింది పోయి ఉన్న హక్కుల పరిరక్షణ కోసం చట్టాల కోసం మోడీ ప్రభుత్వంలో పోరాడవలసిన పరిస్థితి ఏర్పడిదని ఆవేదన వెలిబుచ్చారు. భారతదేశ వ్యాప్తంగా మత ఉన్మాదాన్ని పెంచి పోషించి ప్రజల మధ్యన చిచ్చును లేపి తన పాలను కొనసాగించాలని కుట్రలు చేస్తుందని, దీనికి వ్యతిరేకం ప్రజలు ఐక్యంగా రానున్న కాలంలో బీజేపీని దేశంలో అధికారంలోకి రాకుండా నిలువరించాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య, సిపిఎం గ్రామ నాయకులు ఉడత విష్ణు, మద్యపురం బాల నరసింహ, మచ్చ భాస్కర్, ఉడుత సత్యనారాయణ, కొండ్రి వెంకటేష్, చిక్కుల చంద్రమౌళి, మచ్చ మధు, ఎండి.రహిమాన్, కే.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను తక్షణమే సస్పెండ్ చేయాలి

**-ఎంఆర్‌పీఎస్ జిల్లా కన్వీనర్ దుబ్బ రామకృష్ణ**

*వలిగొండ ప్రభాతవార్త:*



దళిత బంధు పథకంలో లబ్ధిదారుల వద్ద రూ.2 లక్షల నుండి రూ.3లక్షల తీసుకున్న ఎమ్మెల్యేల చిట్టాను ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల ముందు వెంటనే బహిరంగపరచాలని మహాజన నేత మంద కృష్ణ పిలుపుమేరకు దుబ్బ రామకృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణలో అవినీతి లేని పాలనను అందిస్తామని, కన్నా కొడుకు తప్పు చేసినా సహించేది లేదని మాట్లాడిన కేసీఆర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అత్యంత పేద వాళ్ల అయిన దళితుల నుండి రూ.3లక్షల లంచం తీసుకుంటుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అవినీతి ఎమ్మెల్యేల చిట్టా ఉందని మాట్లాడుతున్న కేసీఆర్ ఎమ్మెల్యేల మీద చర్యలు తీసుకోకుండా కేవలం హెచ్చరిక చేసి వదిలేయడమంటే వారి అవినీతిని స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రోత్సహిస్తున్నట్లుగా ఉందని అన్నారు. తకణమే ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధులో అవినీతి చేసిన ఎమ్మెల్యేలను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ నుండి సస్పెండ్ చేయకపోతే కేసీఆర్ ప్రభుత్వమే అవినీతి ప్రభుత్వమని దళిత సమాజం భావిస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మాదిగలు, దళిత, గిరిజన, బలహీన, మైనార్టీ, అగ్రవర్ణ పేదలను, ప్రజాస్వామిక వాదులను కూడగట్టి పెద్ద ఎత్తున పోరాటాలు చేసి బిఆర్ఎస్ పార్టీని బొందపెడుతామని హెచ్చరించారు. మే 2 నుండి 9 వరకు నియోజకవర్గ మండల కేంద్రాల్లో నిరసనలు వ్యక్తం చేసి మే 10న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపడుతామని అన్నారు.

# త్రిబుల్ ఆర్ రోడ్డుపై అసెంబ్లీలో ప్రశ్నిస్తా ప్రభుత్వాన్ని నిలదీస్తా

**-బాధితుల పక్షాన పోరాటం చేస్తున్న తుంగళ్లపల్లి రవికి ప్రశంసలు**

*భువనగిరి ప్రభాతవార్త:*



త్రిబుల్ ఆర్ రోడ్డులో భూములు కోల్పోయిన రైతుల పకాన అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించి నిలదీస్తానని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. అలైన్మెంట్ జరిగి రైతులకు న్యాయం జరిగేంత వరకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలబడి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. టీపీసీసీ డెలిగేట్ నెంబర్ త్రిబుల్ ఆర్ రోడ్డు బాధితుల రైతు సంఘం అధ్యకులు తుంగళ్ళపల్లి రవి బాధితుల పక్షాన గత సంవత్సరం కాలంగా చేస్తున్న పోరాటం ప్రభుత్వంపై కోర్టులో వేసిన కేసు ప్రభుత్వ గెజిట్ వివరాలతో కూడిన 400 పేజీల బుక్ లైట్ భట్టి విక్రమార్కకు రవికుమార్ శనివారం అందజేశారు. న్యాయం కోసం బాధితుల తరపున పోరాటం చేస్తున్న రవికుమార్‌ను సీఎల్పీ నేత ప్రశంసించారు. తరతరాలుగా సేద్యం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న రైతు కుటుంబాలకు త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణం ద్వాఆర రైతులకు తీవ్ర నష్టం ఏర్పడుతుందని, ప్రభుత్వం వెంటనే మార్చి అలైన్మెంట్ మార్చి రైతులకు న్యాయం చేయాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతులపై పెట్టిన కేసులను బెదిరకుండా పోరాటాలు నిర్వహించారని అన్నారు. ప్రభుత్వమే ఒకే ప్రాంతం నుండి మూడు పర్యాయాలు అలైన్మెంట్లు మార్పులు చేసి ప్రభుత్వంలో ఉన్న పాలకులకు మేలు చేసి సామాన్య రైతులకు తీరని అన్యాయాన్ని చేస్తుందని సీఎల్పీ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వివిద గ్రామాల రైతుల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో గేదే మృతి

*నాగారం 07 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని నరసింహులగూడెం గ్రామానికి చెందిన రైతు నోముల వెంకటయ్యకి చెందిన గేదే ఆదివారం విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గేదే రోజువారిగా మేత మేసుకుంటూ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లగా విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిందని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రక్షణ కంచ లేకపోడం వల్లనే గేదే మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి తన పాడి గేదెను కోల్పోవాల్సి వచ్చిందని అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత మండల అధికారులపై చర్యలు తీసుకోని నాకు న్యాయం చేయాలని కోరారు.

# గులాబి గూటికి చేరిన చిరుమర్తి సర్పంచ్ శ్రీశైలం

**బంగారు తెలంగాణలో భాగస్వామ్యం కావాలి**

**ఎంఎల్ఏ భాస్కర్‌రావు, ఎంఎల్‌సి కోటిరెడ్డి**

**మాడ్గులపల్లి, మే 7 ప్రభాతవార్త**

వినూత్నమైన అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచి సబ్బండ వర్గాల సంక్షేమం, సుపరిపాల నందిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో శరవేగంగా సాగుతున్న బంగారు తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మిర్యాలగూడ ఎంఎల్ఏ నల్లమోతు భాస్కర్‌రావు, స్థానిక ఎంఎల్‌సి ఎంసి కోటిరెడ్డిలు అన్నారు. మాడ్గులపల్లి మండలం చిరుమర్తి గ్రామ పంచాయితీ సర్పంచ్ నాంపల్లి శ్రీశైలంతోపాటు నలుగురు గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు 300మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం ఎంఎల్ఏ భాస్కర్‌రావు, ఎంఎల్‌సి కోటిరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి ఎంఎల్ఏ గులాబి కండువాకప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమం త్రి కెసిఆర్ నాయకత్వలంఓ అభివృద్ధి, సంక్షేమ పథఖాలను ప్రజల్లోకొ తీసుకొనివెళ్లి కొత్త పాత అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ కలిసిమెలిసి రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపుకోసం పాటుపడాలన్నారు. ఈకార్య క్రమంలో జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ మోసిన్ అలీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, ఎంపిపి సలహాదారు పోకలరాజు, వేములపల్లి పిఏసిఎస్ ఛైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, పాములపాడు ఎంపిటిసి యాతం కళింగరెడ్డి, పోరెడ్డిగూడెం, కుక్కడం బొమ్మకల్లు సర్పంచులు పోరెడ్డి కోటిరెడ్డి, అలుగుబెల్లి గోవిందరెడ్డి, మారుతి వెంకటరెడ్డి, చిరుమర్తి గ్రామశాఖ అధ్యక్షుడు మహ్మద్ సలీమ్, బంటు రామకృష్ణ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలి



**వేములపల్లి, మే 7 ప్రభాతవార్త**

హైదరాబాద్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో టిపిసిసి ఆధ్వర్యంలో నేడు నిర్వహించనున్న నిరుద్యోగ యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలని టిపిసిసి సభ్యుడు చిరుమర్తి కృష్ణయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రియాంక గాంధీ పాల్గొనే సభకు వేములపల్లి మండలం నుంచి పెద్దఎత్తున యువతీ, యువకులు పార్టీ శ్రేణులు నిరుద్యోగ యువ సంఘర్షణ సభలో పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతీ, యువకులకు నిరుద్యోగభృతి ఇస్తానని చెప్పిన మాట నీటిమీద రాతలుగా మిగిలిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని చెప్పి ఊరికి ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలి కాంతరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తంగెళ్ల సతి రెడ్డి, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు పుట్టల వెంకన్న, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ హాజీ, ఎన్ఎస్‌యుఐ నాయకులు బొంగర్ల వినోద్, కాంగ్రెస్ నాయకులు పాల్వాయి నాగేష్, సైదులు, వెంకన్న, పుట్టల గురవయ్య, పెద్దమామ్ చంటి పాల్గొన్నారు.

## మేటిచందాపురంలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం



**మర్రిగూడ, మే 7 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మేటి చందాపురం గ్రామంలో గత వారం రోజులుగా బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవాలను గ్రామస్తులు ఘనంగా జరుపుకుంటున్నారు. గ్రామానికి చెందిన కుంభం శ్రీనివాసరెడ్డి ప్రతిష్టా మహోత్సవానికి రూ. 5 లక్షలు విరాళంగా అందజేసిన విషయం తెలిసిందే. ఆదివారం జరిగిన ప్రతిష్టా మహోత్సవంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి బొడ్రాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులు రాజగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చలమల కృష్ణారెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామంలో బంధువులు, నాయకుల రాకతో కళ్ల సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగిలి లక్ష్మీప్రసన్న రవి, ఎంపిటిసి ఊరిపక్క సరిత నాగేష్, మాజీ సర్పంచ్ చెరుకు లింగంగౌడ్, దళిత బంధు కమిటీ జిల్లా డైరెక్టర్ లఫంగి నర్సి ంహ, సామాజిక సేవా కార్యకర్త గిరి యాదయ్య, మాజీ డిసిసిబి డైరెక్టర్ అనంత రాజుగౌడ్, మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ, రఘు, శేఖర్, రమేష్, పలు పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా అవార్డు గ్రహీతలకు సన్మానం



**మునుగోడు, మే 7 ప్రభాతవార్త**

మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఛైర్మన్ మాల్గ యాదయ్య ఆధ్వర్యంలో ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి అధ్యక్షుడు డాక్టర్ కంచుకట్ల సుభాష్, శ్రమశక్తి అవార్డు గ్రహీత, కార్మిక ఉద్యమ నాయకులు గుర్రం వెంకటరెడ్డి, దళితరత్న అవార్డు గ్రహీతలు జిల్లా వెంకటేష్ మాదిగ, బేరి గురుపాదం, మాల మహానాడు జాతీయ అధికార ప్రతినిధులకు ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేసి బహుజన రాజ్యాధికారం కోసం పునాదులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నారపాక అంజి, నీలకంఠి రాఘవేందర్, బొడ్డు నాగరాజుగౌడ్, కట్టెకుంట్ల జగన్నాథం, గోపాల్, మేడి సైదులు, వనం అడువయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భరోసా సభకు తరలివెళ్లిన బిఎస్‌పి నాయకులు



**మాడ్గులపల్లి మే 7 ప్రభాతవార్త**

బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ భరోసా సభకు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సభలో ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కుమారి మాయావతి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈకార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ నాయకులు కుక్కముడి శ్రీనివాస్, కోట క్రాంతి కుమార్, పుట్టల దినేష్, గాలిబ్, ఇంద్రవల్లి సైదులు, కోటేష్, కొండా భరత్, నాగరాజు, నాగేంద్రబాబు, కొండల్, యాదయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శిలాఫలకం నాటారు.. ప్రారంభించడం మరిచారు

**మర్రిగూడ, మే 7 ప్రభాతవార్త**

మర్రిగూడ మండల కేంద్రంలో ఆర్అండ్‌బి నిధులు రూ. 44.2 లక్షల నిధులతో మంజూరైన ఆర్అండ్‌బి సీసీ రోడ్డును ప్రారంభించడానికి సంబంధిత అధికారులు శిలాఫలకం నాటారు. అయినా ప్రారంభించడం మరిచారు. గత నెల 28న ఆర్అండ్‌బి అధికారులు పర్యవేక్షణలో మర్రిగూడ బస్టాండ్ రాజీవ్ గాంధీ విగ్రహం నుండి కొండూరు రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మించేందుకు నిర్ణయించారు. కాగా ఈ నెల 1న మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభోత్సవం చేయడం కోసం స్థానిక పిఏసిఎస్ కార్యాలయం ఎదురుగా శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అలసత్వం, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా శిలాఫలకాన్ని కాగితాల్లో రాశారు కానీ ప్రారంభించడంలో విస్మరించారు. దీంతో మండల కేంద్రంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అధికారుల నిర్లక్ష్యం పట్ల మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఆదివారం కూడా మేమే సైతం



**మర్రిగూడ, మే 7 ప్రభాతవార్త**

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో మండల విఏవోల ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె 21వ రోజుకు చేరింది. కుటుంబం, పిల్లలను సైతం విడిచి మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె, దీక్షలు ఆదివారం సెలవు దినాన్ని సైతం లెక్కచేయకుండా ధర్నా చేయడం పట్ల ప్రజలు ఆకట్టుకుంది. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడాన్ని పలువురు విమర్శించారు. నిరహార దీక్షలో భాగంగా చంద్రకళ, గోపాల్, కవిత, పద్మ, విజయ, కల్పన, పురుషోత్తం, బుగ్గయ్య, యాదమ్మ, శోభ, కరుణ, యమున, వినీల, వనజ, సునంద, రాణి, రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## శవపేటిక ఫ్రీజర్ బాక్స్ బహుకరణ

**నడిగూడెం, మే 7 ప్రభాతవార్త**

మండలంలోని చెన్నకేశవాపురం గ్రామానికి చెందిన సుంకర వెంకటనర్సమ్మ జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు ఆదివారం గ్రామపంచాయితీకి శవపేటిక ఫ్రీజర్ బాక్సును బహుకరించారు. ఆమె కుటుంబ సభ్యులు వెంకటేశ్వరరావు, ప్రవీణ్‌బాబు, సుధాకర్‌లు ఈ బాక్సును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వై. లింగారెడ్డి, ఉపసర్పంచ్ ఉపేందర్, సింగిల్‌విండో ఛైర్మన్ గోసుల రాజేష్, నాయకులు పాలడుగు ప్రసాద్, సుబ్బారావు, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుతాం : ఎమ్మెల్యే

**చౌటుప్పల్, మే 7 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని 19వ వార్డులో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంలతో ఆదివారం కలిసి పర్యటించారు. వడ్ల దాటి కింద నివాసం ఉంటున్న ప్రజల నివాసాలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. చెరువు కట్ట నుంచి జాలుగా వచ్చే నీటి సమస్య, డ్రైనేజి, సిసి రోడ్లను వెంటనే చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. హైండ్లుం మార్కెట్‌లో విద్యుత్ సమస్య, లూప్‌లైన్ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం స్థానిక 17వ వార్డులో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజి కాలువల పనులను ఆయన సందర్శించి పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులు చేపట్టాలన్నారు. మున్సిపల్ అభివృద్ధికై చేపట్టిన పనులపై స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో మీడియాతో మాట్లాడారు. మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుతామన్నారు. ఈ కార్యక్రమాల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, సిపిఎం



నాయకులు ఎండి.పాషా, బండారు నర్సింహా, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, దండ అరుణ్‌కుమార్, కొరగోని లింగస్వామి, ఆలె నాగరాజు, సుల్తాన్ రాజు, తాడూరి పరమేష, బొంగు జంగయ్యగౌడ్, మునకుంట్ల సత్యనారాయణ, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, కానుగు బాలరాజు, వెంకటేశం యాదవ్, కాకి సుందరయ్య, టి.నర్సింహా, కాలనీ వాసులు కె.సైదులు, నర్సింహా, మురళి, విజయ్, ఆగయ్య, శ్రీకాంత్, మారుపాక కార్తీక్ తదితరులున్నారు.

# వైభవంగా బొడ్రాయి,విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం :



**చిలుకూరు, మే 7 ప్రభాతవార్త ;**

మండలకేంధ్రంలోని కొత్త చిలుకూరులో నూతనంగా నిర్మించిన బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపణ మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈకార్యక్రమానికి కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హజరై మిట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి అనుగ్రహంలో గ్రామ ప్రజలు సుఖ సంతోశాలతో ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక దైవ చింతనతో ప్రశాంతత ఉంటుందన్నారు. అదేవిదంగా మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి బొడ్రాయి ప్రతిష్ఠాపణలో పాల్గొని పూజలు నిర్వహించారు. బొడ్రాయి ప్రతిష్ఠాపణ సందర్భంగా పలు ప్రాంతాల నుడి వచ్చిన బందువులు, భక్తులతో చిలుకూరు కోలహాలంగా మారింది. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిద పార్టీల నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భరోస సభకు తరలిన బియస్‌పి నాయకులు



**చిలుకూరు, మే 7 ప్రభాతవార్త ;**

బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సరూర్నగర్ గ్రౌండ్‌లో జరిగిన తెలంగాణభరోస సభకు ఆదివారం చిలుకూరు మండలం నుంచి బిఎస్‌పి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ముందుగా నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరి ఉపేందర్ అంబేద్కర్, జగ్జీవన్‌మ్ విగ్రహలకు పూమాలలు వేచి బస్సుకు జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బీయస్‌పి కోకన్వీనర్ ముద్దిగొండ నాగయ్య, బీయస్‌పి నాయకులు కాంపాటి రంజీత్‌కుమార్, ముదిగొండ వెంకటి, గంటెపంగు మేరి, కందుకూరి రాకేష్, వెంకన్న, మహేష్, తదితరులున్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**బీబీనగర్, మే 7 ప్రభాతవార్త**

బీబీనగర్ మండలం గొల్లగూడెం గ్రామ పంచాయతీలో పనిచేసే అబ్దుల్లాపురం మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న సర్పంచు గుండెబోయిన రమేష్ యాదవ్ ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎంపిపి సుధాకర్ సమకూర్చిన రూ.10 వేల నగదును ఆదివారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పంజాల సతీష్‌గౌడ్, సర్పంచులు పిప్క లక్ష్మీ లక్ష్మీనారాయణ, గుండెబోయిన రమేష్, ఉప సర్పంచు శెట్టి నరేష్ యాదవ్, మాజీ సర్పంచు ఒగ్గు పాండు, నర్సింహా, బిఆర్ఎస్ నాయకులు మట్ట శ్రీనివాస్, బాలనర్సింహా, గణేష్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**వేములపల్లి, మే 7 ప్రభాతవార్త**



యాసంగి ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం ఐకెపి పిఎసిఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని వేములపల్లి వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎంపిటిసి చల్లబొట్ల చైతన్యతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతవారణ శాఖ అధికారులు చెబుతున్నారని రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. లారీలు రాక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నాని అధికారులు చొరవ తీసుకొని ధాన్యాన్ని త్వరితగతిన ఎగుమతి చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు సోమయ్య, సత్తిరెడ్డి, షేక్ జానిమియా, నరసింహా, బిక్షం, సైదమ్మ, వెంకటేశ్వర్లు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెట్టొద్దు



**తిరుమలగిరి 07 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఇబ్బంది పడోద్దని ఐకెపి, పిఏసిఎస్ కేంద్రాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర ఇవ్వాలనే ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమం మధ్య దళారుల వల్ల నీరు గారుతుంది. తుంగతుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలతో పాటు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులు కోనుగోలులో ఆలస్యం జరుగుతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెంటర్ల వద్ద దాదాపు నెల రోజున నుండి ధాన్యం పోసి నేటి వరకు కాంటాలు వేయకపోవడం శోచనీయమంటున్నారు. దీనికి తోడు ఈ సంవత్సరం వడగండ్ల వర్షాలు పలుమార్లు వచ్చి మరోక విధంగా నష్టపరుస్తున్నాయి. ఇప్పటికే కొంత మంది ధాన్యం తడిసి మొలకెత్తిన సంఘటనలు చాలా ఉన్నాయి. కాంటాలు అయిన లోడింగ్ కాకపోవడంతో తడుస్తున్న సంఘటనలు కూడా ఎదురవుతున్నాయి. తిరుమలగిరి మండలంలో ఐకెపి, పిఏసిఎస్ కేంద్రాల వద్ద రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి సౌకర్యం, టెంట్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికి ఏ ఒక తాడ కూడా టెంట్లు కనిపించకపొవడంతో పాటు మంచినీటీ సౌకర్యం కూడా ఏర్పాటు చేయలేదని రైతులు వారి సోంత బాటిళ్లలో వాటర్ తెచ్చుకుంటున్నామని తెలిపారు. అధికారులు ధాన్యం కాంంటాలు వేగవంతంగా వేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని అధికారులు, పాలకులు చెప్పుతున్నప్పటికి అవేమి కనపడడం లేదు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు 20 రోజులు గడుస్తున్నప్పటికి ఒక్కో కేంద్రం వద్ద రోజుకు ఒక్కోక్క లారీ మాత్రమే వెళ్తుందని పలువురు రైతులు తెలిపారు. మండలంలో ఉన్న ధాన్యం కోనుగోలు కేంద్రాల నుండి రోజుకు రెండు నుంచి మూడు లారీలు అవసరమున్నప్పటికి కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల సెంటర్ల వద్దే ధాననయం ఆగుతుందని పలువురు రైతులు తెలిపారు. డ్రైవర్లు తమకు బత్తా రూపకంగా బస్తాకు రూ.2 చెల్లిస్తేనే లోడింగ్ చేసుకుంటామని లేదంటే ససేరా అన్న సంఘటనలు కూడా ఉన్నాయి. తిరుమలగిరి మండల తహసీల్దార్ చొరవ తీసుకోని లారీ కాంట్రాక్టర్‌తో మాట్లాడిన తర్వాత బస్తాకు రూపాయి చొప్పున తీసపుకోని లోడింగ్ చేస్తున్నారు. రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పుతూనే అదును దొరికినప్పుడు నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఐకెపి కేంద్రాల్లో అమ్మడానికి బదులు మార్కెట్ యార్డులో అమ్ముకోవడమే

# యువత క్రీడల్లో రాణించాలి : వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి



**బీబీనగర్, మే 7 ప్రభాతవార్త**

యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకుని క్రీడల్లో రాణించాలని బిఆర్ఎస్ మండల నాయకులు వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. కొండమడుగు గ్రామంలో క్రికెట్ టీమ్(ట్రోఫీ ఫైటర్స్) సభ్యులకు జెర్సీ డ్రెస్సులను ఆయన ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా్లడుతూ క్రీడాకారులకు తాను ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాకిటి గనేష్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షులు ముల్లారం పాండు, కో-ఆప్షన్ సభ్యులు ఎట్టయ్య, గ్రామశాఖ ఉపాధ్యక్షులు ఆడెపు ఆంజనేయులు, ఏర్పుల ముత్యాలు, వాకిటి కరుణాకర్‌రెడ్డి, బిసి సెల్ మండల ప్రధాన కార్యదర్శి దూసరి మహేష్‌గౌడ్, మంద భాస్కర్, బిఆర్ఎస్‌వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కడెం కిరణ్‌కుమార్, మహేష్, బాలు, అనిల్, అరుణ్, భాను, మహేష్,సాయి,తదితరులున్నారు.

## రైతును రాజును చేయడమే కెసిఆర్ లక్ష్యం

చండూరు/గట్టుప్పల్,7మే, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో రైతును రాజును చేయడమే లక్ష్యంగా బారాస ప్రభుత్వం రాష్ట్రంలో పండించిన ప్రతి గింజకు మద్దతు ధర కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం సహకరించకున్నా కొంటుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొండాపురం, తెరెట్‌పల్లి ,గట్టుప్పల్ గ్రామాల రైతులకు అనుకూలంగా కొండాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నారని ,రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుల కోడి సుష్మవెంకన్నఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి కర్నాటి వెంకటేశం, ఎంపిటిసి గొరిగె సత్తయ్య,



జిల్లా రైతుబంధు సమితి సభ్యులు కోడి వెంకన్న, సర్పంచ్ వీరమళ్ల శ్రీశైలం, డైరెక్టర్‌లు గిరి సత్తయ్య, తిరందాసు ఆంజనేయుఉలు, అచ్చిన శ్రీనివాస్, డరెక్టర్ ఘాన్సీరామ్, ఇడెం కైలాసం, అవ్వారి శ్రీనివాసులు, మలిగ శ్రీశైలం, బరిగల లింగయ్య, మండల పార్టీ అధ్యక్షులు పాటల వెంకన్న పాల్గొన్నారు.

## రైతును రాజును చేయడమే కెసిఆర్ లక్ష్యం

చండూరు/గట్టుప్పల్,7మే, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో రైతును రాజును చేయడమే లక్ష్యంగా బారాస ప్రభుత్వం రాష్ట్రంలో పండించిన ప్రతి గింజకు మద్దతు ధర కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం సహకరించకున్నా కొంటుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొండాపురం, తెరెట్‌పల్లి ,గట్టుప్పల్ గ్రామాల రైతులకు అనుకూలంగా కొండాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నారని ,రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుల కోడి సుష్మవెంకన్నఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి కర్నాటి వెంకటేశం, ఎంపిటిసి గొరిగె సత్తయ్య, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు కోడి వెంకన్న, సర్పంచ్ వీరమళ్ల శ్రీశైలం, డైరెక్టర్‌లు గిరి సత్తయ్య, తిరందాసు ఆంజనేయుఉలు, అచ్చిన శ్రీనివాస్, డరెక్టర్ ఘాన్సీరామ్, ఇడెం కైలాసం, అవ్వారి శ్రీనివాసులు, మలిగ శ్రీశైలం, బరిగల లింగయ్య, మండల పార్టీ అధ్యక్షులు పాటల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల సాధనే లక్ష్యంగా పోరాటాలు

నేరేడుచర్లరూరల్ మే 7 ప్రభాతవార్త



కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరా టాలు చేస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధను ంజ యనాయుడు అన్నారు. ఆయన ఆదివారం నేరేడుచర్ల మండలం దొడ్డవా రిగూడెం, బోడల్‌దిన్న గ్రామా లలో సి పిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే కార య్ క్రమాలలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 చట్టాలుగా చేసి కార్మికులను బానిసలుగా చేసే కుట్ర చేస్తుందని ఈ కుట్రను తిప్పికొట్టేందుకు మేడే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని ఎ లుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల, పట్టణ కార్యద ర్శులు ఎల ్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీని వాసరెడ్డి, వ్యవసాయ కా ర్మికసఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం, దామరచర్ల సైదులు, ఎల్లబోయిన నర్సయ య్ తదితరుతలు పాల్గొ

## యూత్ కాంగ్రెస్ నేత ముక్కెర శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు

నల్లగొండ టౌన్, మే 07, ప్రభాతవార్త:



యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ముక్కెర శ్రీనివాస్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా నల్లగొండ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వారి నివాసంలో కేక్ కట్‌చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. యూత్ కాంగ్రెస్ రాజకీయాలలో చురుకైన పాత్ర పోషించిన శ్రీనివాస్, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు బుర్రి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి, ఎంపిటిసి చింతగిరి చైతన్య, యూత్ కాంగ్రెస్ స్టేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గండమళ్ళ మనోహర్, కాంగ్రెస్ నాయకులు నంద్యాల బ్రహ్మానందరెడ్డి, మామిడి కార్తీక్, పెరిక సంపత్, బాలు, సతీష్, శివ, సైదులు, పాల్గొన్నారు.

## క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ మే 7 ప్రభాతవార్త



కబడ్డీ క్రీడలో నైపుణ్యాలను పెంపొందించుకొని రాష్ట్ర, జాతీయస్థాయిల్లో రాణించాలని జిల్లా కబడ్డీ అసోసియేషఅధ్యక్షులు బెల్లంకొండ రామచందర్‌గౌడ్, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు దేవరం రవీందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోనిఎన్ఎస్‌పి క్యాంప్‌లో నిర్వహిస్తున్న వేసవి కబడ్డీ శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. జిల్లాలో కబడ్డీ అభివృద్ధికి అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక శిబిరాలు నిర్వహిస్తున్నామని, యువత దానిని సద్వినియోగం చేసుకొని ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శిబిరం శిక్షకులు సునీల్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు దేవిశెట్టి రవి,మైసయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఉస్మాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

త్రిపురారం,7మే, ప్రభాతవార్త:



మండలంలోని అల్వాల్‌పాడు సర్పంచ్ చెవుల రామయ్య సోదరుడి భార్య ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందారు.ఆదివారం ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరేందర్‌లతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి ,మృతురాలి భర్త చెవుల సైదులును పరామర్శించి, బాధితకుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా నాయకులు రాయనబోయిన వెంకన్నయాదవ్, గుండ్లపల్లి వెంకట్‌రెడ్డి, శీలం వెంకటేశ్వర్లు, చెవుల నగేష్, రాంబాబు, వెంకన్న, చంద్రమోహన్,సైదానాయక్, సోమయ్య, వలరాజు, తదితరులు ఉన్నారు. అదేవిదంగా టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ మువ్వా అరుణ్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

త్రిపురారం,7మే, ప్రభాతవార్త:



మండలంలోని డొంకతండా రేషన్ డీలర్ ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడటంతో ఆయనను పరామర్శించి. స్థానిక రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు సంఘం మండల అధ్యక్షులు షేక్ యూసుఫ్‌బాబా తెలిపారు. సంఘం డివిజన్ అధ్యక్షులు పగిళ్ల వెంకటేశ్వర్లుతో కలిసి ఆదివారం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. అందజేసిన వారిలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి నేణావత్ ధర్మనాయక్, ఐఎంజి పాయింట్ కోశాధికారి రాములునాయక్, ఎస్‌కె హుస్సేన్, ఆదాం అలీ, తదితరులు ఉన్నారు.

## నేడు కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ చెక్కుల పంపిణి

త్రిపురారం,7మే, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని రైతువేదికలో ఈ నెల 8న మద్యాహ్నాం కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ చెక్కులను ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ పంపిణి చేయనున్నట్లు తహసీల్దార్ కెసి.ప్రమీల తెలిపారు. ఆదివారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 79మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణి చేయనున్నందున లబ్దిదారులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు. ఆమె వెంట నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు, ఏఆర్ఐ ఝాన్సీ తదితరులు ఉన్నారు.

## .దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

చందంపేట,7మే, ప్రభాతవార్త:

పెద్దమ్మతల్లి అనుగ్రహంతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం చందంపేట మండలం బొల్లారంపట్టి గ్రామంలో రూ.12లక్షలతో నిర్మించిన పెద్దమ్మ దేవాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన ఉండాలని , దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ప్రజలందరూ ఆ తల్లిదయవల్ల సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు నాయిని సుదీర్‌రెడ్డి, యసాని రాజవర్ధన్‌రెడ్డి, పసునూరి యుగందర్‌రెడ్డి,రమావత్ మోహన్ కృష్ణ, స్థానిక సర్పంచ్ పార్వతి మకట్‌లాల్, నేనావత్ లాల్‌సింగ్,బొద్దికూరా మహాలక్ష్మయ్య, శేవ్వ నారాయణ, నేనావత్ చంద్రబాబు, పంతునాయక్, నేనావత్ రమేష్ నాయక్, గోవర్ధన్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఆటోయూనియన్ అధ్యక్షునిగా నాగుల్‌మీరా

నేరేడుచర్లటౌన్ మే 7 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని ఆటో కార్మికులు ఆదివారం బిఆర్‌టియు నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ అధ్యక్షతనసమావేశమై నూతన అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. ఆటో యూనియన్ అధ్యక్షునిగా నాగుల్‌మీరాను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్‌టియు నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. గతంలో ఏ ప్రభుత్వం అందించని విధంగా ముఖ్యమంత్రి కెసి ఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నం గోపి, చింతకాయల గోపి, ఇంటి రవి, వెంకీ, మట్టయ్య, జహంగీర్, మురళి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం

నడిగూడెం, మే 7 ప్రభాతవార్త



మండలంలోని కరివిరాల శివారు గ్రామమైన వెంకట్రాంపురంలో ఆదివారం శ్రీ ఆంజనేయస్వామి, కనకదుర్గ, ముత్యాలమ్మ దేవత ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా వైభవోపేతంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా చేపట్టిన పూజా కార్యక్రమాల్లో కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దేవాలయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల సమ్మేళనం



మునగాల, మే 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందించారు. వయస్సును మరిచి ఆటలాడుతూ పాటలు పాడారు. గతించిన మిత్రులను తల్చుకుని సంతోషాన్ని తెలుపుకున్నారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు శంకరయ్య, దయానంద్, జానిమియా, నిరంజన్‌రెడ్డి, స్వరాజ్యలక్ష్మి, సత్యనారాయణ, రామచంద్రయ్య, జానీ మహ్మద్, అనంతరాములు, రామ్మోహన్‌రావు, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన కాజ్‌వే

నడిగూడెం, మే 7 ప్రభాతవార్త



మండలంలోని రత్నవరం గ్రామం ముందు ప్రధాన రహదారిపై కాజ్‌వే దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. నిత్యం ఎంతో మంది ఈ కాజ్‌వే గుండా ఎన్నో గ్రామాలకు ప్రయాణిస్తుంటారు. పట్టించుకునే నాధుడే కరువవడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. భారీ వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో కాజ్‌వే నీటి ఒరవడికి కొట్టుకుపోవడంతో గ్రామ సర్పంచ్ పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపి మరమ్మత్తులు జరిపించారు. తిరిగి రాకపోకలతో దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. ప్రజాప్రతినిధులు నిత్యం సదరు కాజ్‌వే గుండా ప్రయాణిస్తున్నారే తప్ప నిధులు మంజూరు చేయించి కాజ్‌వే మరమ్మత్తులకు చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ప్రజల ఇబ్బందులు తొలగడం లేదు. వేసవిలో మరమ్మత్తులు జరిపిస్తే తప్ప వర్షాకాలం ప్రారంభమైతే మరమ్మత్తులు చేసే అవకాశం ఉండదు. కాజ్‌వే కింది భాగంలో నీరు ప్రవహిస్తుంది. చుట్టుపక్కల పొలాల నీరు కూడా కాజ్‌వే కింది భాగం నుండి పోతుంటాయి. ప్రస్తుతం వ్యవసాయ పనులు కూడా నిలిచిపోయినందున మరమ్మత్తులు జరిపిస్తే ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుంది. కాజ్‌వే గుండా వాహనాలు ఎంతో జాగ్రత్తగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏ మాత్రం అజాగ్రత్తగా నడిపినా ఫల్టీ కొట్టడం ఖాయం. నిత్యం ఎన్నో గ్రామాలకు వందలాది వాహనాలు ప్రయాణిస్తున్నందున కాజ్‌వే మరమ్మత్తులు జరిపించి ఇరువైపులా ఇసుక తడకలను ఏర్పాటు చేస్తే తప్ప ప్రజల ఇబ్బందులు తొలగవు.

# ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

కోదాడ టౌన్, మే 7 ప్రభాతవార్త



రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కోదాడ పిఏసిఎస్ చైర్మన్ ఆవుల రామారావు అన్నారు. ఆదివారం మండల సొసైటీ పరిధిలోని గుడిబండ, గణపవరం, తొగర్రాయి, తమ్మరబండపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల సెంటర్లను సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. నేటి వరకు 90 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి అయిందని, మిగతా 10 శాతం కూడా వీలైనంత తొందరగా రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తామన్నారు. తాలు, తేమ లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాయి రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి సహకరించాలన్నారు. వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ టార్పాలిన్ పట్టాలను అందుబాటులో ఉంచుకుని సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించే విధంగా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వట్టె సీతారామయ్య, బుర్ర చంద్రమౌళి, సిబ్బంది వీరబాబు, పవన్, సురేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

# గోతులు తవ్వుతారు... పనులు నిలిపివేస్తారు

## - నేరేడుచర్లలో రహదారుల విస్తరణ తీరు

నేరేడుచర్లటౌన్ మే 7 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో రహదారి విస్తరణ పనుల్లో భాగంగా మురుగు కాలువల నిర్మాణం కోసం లోతుగాగోతులు తవ్వి పనులను నిలిపివేస్తుండటంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మున్సిపాల్టీపరిధిలో ప్రధాన రహదారుల విస్తరణ పనులు చేపట్టారు. రామాపురంరోడ్డు, మున్సిపాల్టీరోడ్లలో డ్రైనేజీ నిర్మాణ పనులు చేశారు. ప్రస్తుతం జాన్‌పాడ్ విస్తరణ పనులు చేపట్టారు. సుమారు 20రోజుల క్రితం మురుగు కాల్వల నిర్మాణంకోసందుకాణాల ముందు, గృహాల ముందు లోతుగా తవ్వారు. తవ్విన తర్వాత కొన్నిరోజులు పనులు నిలిపివేశారు. తిరిగి కొన్నిరోజుల తర్వాత రహదారికి ఒకవైపు మురుగు కాలువ కొంతభాగం నిర్మించారు. మరోవైపు నిర్మించకుండావదిలివేశారు. దీంతో దుకాణాల ముందు లోతైన గుంతలు ఉండటంతో వెళ్లలేక అవస్థలు పడుతున్నారు. అసలే వ్యాపారాలు సరిగా లేక దుకాణాదారులు ఇబ్బందులు పడుతుండగా దీనికితోడు లోతైన గుంతలు తవ్వి డ్రైనేజీ నిర్మించకుండా వారాల కొద్దీ జాప్యం చేస్తుండటంతో మరింత నష్టపోతున్నామని దుకాణాదారులువాపోతున్నారు. వృద్దులు, చిన్నపిల్లలు, మహిళలు దుకాణంలోకి, గృహాలలోకి వెళ్లలేక పోతున్నారు. ఈ పనులు ఎప్పుడుమొదలు పెడతారో, ఎప్పుడు ఆపుతారో అర్థంకాని పరిస్థితి నెలకొందని, చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పనులు చేయలేని పరిస్తితి ఉంటే గోతులు తవ్వకూడదని స్థానికులు సూచిస్తున్నారు. ఈ పనుల జాప్యంపై పనులనుపర్యవేక్షిస్తున్న ప్రజారోగ్యశాఖ కానీ, మున్సిపల్ అధికారులుగానీ పట్టించుకోవడం లేదనిస్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని త్వరతగతిన పనులు పూర్తిచేసి ఇక్కట్లు తొలగించాలని కోరుతున్నారు.

## విద్యతోనే సామాజిక మార్పు

కోదాడ టౌన్, మే 7 ప్రభాతవార్త



పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ది మాస్టర్ మైండ్స్ స్కూల్ మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యతోనే పేద విద్యార్థుల జీవితాల్లో మార్పు వస్తుందని ఆయన తెలిపారు. గణపవరం గ్రామం నుండి ఉన్నత విద్యనభ్యసించి డాక్టర్ వృత్తిలో రాణిస్తున్నటువంటి డాక్టర్ ప్రమీల శ్రీపతిరెడ్డి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలనే లక్ష్యంతో గ్రామంలో పాఠశాలలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. డాక్టర్ శ్రీపతిరెడ్డి దంపతులు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అభినందించారు. అన్ని దానాల్లో కెల్లా విద్యాదానం గొప్పదన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింత కవితరెడ్డి, ఎంపిటిసి బిందు సుమన్, మాజీ ఎంపిపి రమేష్‌బాబు, దేవాలయ కమిటీ చైర్మన్ నరసింహారావు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జెసి మోహన్‌రావు

మునగాల, మే 7 ప్రభాతవార్త



మండల పరిధిలోని తాడ్వాయి, నేలమర్రి గ్రామాల్లో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం సూర్యాపేట జిల్లా జాయింట్ కలెక్టర్ మోహన్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలోని వరి ధాన్యపు రాశులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అకాల వర్షాల నేపధ్యంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. క్రమపద్దతి పాటిస్తూ ధాన్యం కాంటాలు వేయాలని, కాంటాలు వేసినందుకు హమాలీలకు డబ్బులు వేయవద్దని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టి తాలు లేకుండా ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. తహసీల్దార్ జవహర్‌లాల్, నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సంఘర్షణ సభను జయప్రదం చేయాలి

**చింతపల్లి,7మే, ప్రభాతవార్త:**

హైద్రాబాద్‌లో సోమవారం జరిగే నిరుద్యోగ సంఘర్షణ ర్యాలీకి వేలాదిగా నిరుద్యోగ యువతి యువకులు తరలిరావాలని దేవరకొండ పిసిసి సభ్యులు నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. ఆదివారం చింతపల్లి మండల పరిధిలోని మాలవీటి నగర్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలముందు ఇచ్చిన వాగ్దానాలు తంగలో తొక్కి నిరుద్యోగ యువతి యువకులను మోసం చేశారని ఆరోపించారు. యువత ఎక్కడ నిలదీస్తారోననే ఉద్దేశ్యంతో ఖాళీగా ఉన్న కొన్ని శాఖలలో మాత్రమే నోటిఫికేషన్లు జారీ చేసి పరీక్షలు నిర్వహించి పేపర్లు లీక్ చేయడంతో ఎంతో మంది నిరుద్యోగ యువతి యువకులు రోడ్డున పడ్డారని వారు ఆవేధన వ్యక్తం చేశారు. వారి పక్షాన పోరాడేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్దంగా ఉందన్నారు. అందులో భాగంగా సోమవారం హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిరుద్యోగ సంఘర్షణ



సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నిరుద్యోగ సంఘర్షణ ర్యాలీకి దేవరకొండ నియోజకవర్గంనుండి సుమారు 5వేలమంది నిరుద్యోగ యువతీయువకులు ,కార్యకర్తలను సభకు తరలించేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి నర్సిరెడ్డి, మాజి జెడ్‌పిటిసి హరినాయక్, ఎండి.ఇమ్రాన్, శ్రీనివాస్, కిషన్ నాయక్, మహేష్ గౌడ్, రాజు గౌడ్, కొప్పుల జంగయ్య గౌడ్, మునుకుంట్ల శేఖర్‌గౌడ్, ఉప్పు శేఖర్, శ్రీశైలం, మల్లేష్ యాదవ్,ముద్దం కృష్ణగౌడ్, ఎండి ఖలీల్, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**నార్కట్‌పల్లి, మే 7 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో నూతనంగా నిర్మింస్తున్న ముత్యాలమ్మ తల్లి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమాన్కిఇ స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిధిగా హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలను, పూజా కార్యక్రమాలను జరుపుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్, రైతు బంధు అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి, ఉపసర్పంచ్ సిరిపంగి స్వామి, కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ, నాయకులు మచ్చ ముత్యాలు, రాగిరి శివ శంకర్, దేవాలయ కమిటి సభ్యులు బాజ



మురళి, పెరుమాళ్ళ రవి, వీరం బాలరాజు, వీసం మల్లయ్య, నర్సింహ్మ, రవి, చింతపల్లి బయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

# ఛలో సరూర్ నగర్ విజయవంతం చేయాలి

**నార్కట్‌పల్లి, మే 7 ప్రభాతవార్త**

యువత ఆకాంక్షలు అమరుల ఆశయాలను తీర్చేందుకు ఈ నెల 8న హైద్రాబాదు నడిబొడ్డున సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం నందు జరుగనున్న యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలని జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు నార్కట్‌పల్లి ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. ఆదివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ వల్ల పూర్తిగా మోసపోయిన యువత ఇప్పటికైనా మేల్కోవాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత శ్రీమతి సోనియాగాంధి అడుగుజాడల్లో పార్టీని బలోపేతం చేసస్తూ నిత్యం ప్రజలకోసమే ప్రజల్లో తిరుగుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసాలను ఎండగడుతున్న ప్రియాంక గాంధి ఈ సదస్సులో యూత్ డిక్లెరేషన్ చేయనున్నారని, మండలంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు మరయముఖ్యంగా నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో ఈ సదస్సుకు తరలి రావాలని, సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో జిల్లా సీనియర్ నాయకులు ఔతరాజు యాదయ్య, వడ్డగోని నర్సింహ్మ, యానాల రాంరెడ్డి, వేముల సత్తయ్య, పుల్లెంల లింగయ్య, లింగాల రాములు, వేముల వెంకన్న, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఎస్.కె.సమ్మద్, ఐతరాజు వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు మేడబోయిన బాలు, జిల్లా చిన్న, తొగ్రవెల్లి నాగరాజు, మంద శ్రవణ్, పరమేశ్, సూరబోయిన ప్రసాద్, పెద్దింటి అనిల్ రెడ్డి, రెడ్డిపల్లి , రాచకొండ సాయి, వెంకన్న, నరేష్, మందడి సంజీవ రెడ్డి, బందారపు సాయి, మహేశ్, ప్రవీణ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారంలో అభివృద్ధి చెందాలి

**నార్కట్‌పల్లి, మే 7 ప్రభాతవార్త**



తమకు ఉన్న నైపుణ్యాలతో అందరూ తమకు అనువైన వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన నాంపల్లి శ్రీను మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన న్యూ ఒరిస్సా ధాబా ఆండ్ రెస్టారెంటు ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి గౌడ్ , ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్, నాయకులు వేముల నర్సింహ్మ, గడ్డం పశుపతి, సూర ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిటిసి సభ్యుడు మర్రి వెంకటేశం మృతి

**చిట్యాల రూరల్, మే 7 ప్రభాతవార్త**

మండల పరిధిలోని సుంకెనపల్లి గ్రామానికి చెందిన గుండ్రాంపల్లి -2 ఎంపిటిసి సభ్యుడు మర్రి వెంకటేశం అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన వెంకటేశం విద్యా కమిటీ చైర్మన్, వార్డు సభ్యులు, సర్పంచ్‌గా పలు పదవుల్లో పనిచేశారు. ప్రస్తుతం గుండ్రాంపల్లి - 2 ఎంపిటిసిగా 2019 నుండి కొనసాగుతున్నారు. గత కొద్ది రోజులుగా ఆయన కాలేయ సంబంధిత వ్యాధితో భాదపడుతున్నారు. హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో ఆదివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. మర్రి వెంకటేశంకు భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన స్వగ్రామంలో మృతదేహానికి కుటుంబ సభ్యులు అంతక్రియలు నిర్వహించారు.



# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

**అనంతగిరి, మే 7 ప్రభాతవార్త**

అభయాంజనేయస్వామి అనుగ్రహంతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయస్వామి, నవగ్రహ, సుబ్రహ్మణ్య దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట, ముత్యాలమ్మ పోతురాజు మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ రాణి జాన్, మాజీ సర్పంచ్ ఐతనబోయిన వెంకటేశ్వర్లు, గ్రామశాఖ అధ్యక్షుడు కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# పనులను వేగవంతం చేయాలి

**నార్కట్‌పల్లి, మే 7 ప్రభాతవార్త**



మండలంలోని చిన్నతుమ్మలగూడెం గ్రామంలో ఈ నెల 12, 13 తేదీలలో గ్రామంలోని దేవాలయ బ్రహక్మత్సవాలు జరుగనున్న నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని నకిరేకల్ శాపన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం ఆయన గ్రామంలో కలియతిరిగి పనులు జరుగుతున్న తీరును పరిశీలించి అధికారులకు సిబ్బందికి త్వరతిగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట అధికారులు, గ్రామస్థులు పలువురు నాయకులు ఉన్నారు.

# పార్టీని నమ్ముకున్న వారి కుటుంబానికి అండగా..

**నార్కట్‌పల్లి, మే 7 ప్రభాతవార్త**



బిఆర్ఎస్ పార్టీని నమ్ముకుని గత కొన్ని సంవత్సరాలుగా యువజన విభాంగలో సేవలందిస్తున్న చిన్నతుమ్మలగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు బాత్క మల్లేష్ తండ్రి ఇటీవలి అకాల మరణం చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదివారం మల్లేష్ నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేలు ఆర్ధిక సహాయం అందజేశారు. పార్టీని నమ్ముకున్న వారందరూ ఒకే కుటుంబ సభ్యులని ఎవరికి కష్టం వచ్చినా అందరం కలిసి ఆదుకుంటామని ఆయన వారికి ధైర్యాన్ని ఇచ్చారు. ఆయన వెంట మల్లేష్ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

# ప్రత్యేక పూజలు

**నార్కట్‌పల్లి, మే 7 ప్రభాతవార్త**



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించతలపెట్టిన ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణ శంకుస్థాపన పూజా కార్యక్రమాలకు విశ్రాంత ఉపాధ్యాయులు చెర్వుగట్టు దేవస్థాన మాజి ధర్మకర్త రాధారపు భిక్షపతి, మాజి ఎంపిటిసి రాధారపు విజయలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఎంపిటిసి మర్రి వెంకటేష్‌కు కన్నీటి వీడ్కోలు

చిట్యాల రూరల్, మే 7 ప్రభాతవార్త

చిట్యాల మండలం గుండ్రాంపల్లి - 2 ఎంపిటిసి సభ్యుడు మర్రి వెంకటేశం ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన గత కొద్ది రోజులుగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని స్వగ్రామమైన సుంకెనపల్లికి తీసుకువచ్చారు. మృతదేహాన్ని చూసి గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు వివిధ పార్టీల నాయకులు కన్నీటితో వీడ్కోలు పలికారు. అంత్యక్రియల్లో ఆయన కుమారుడు మర్రి మహేష్ చితి పట్టుకుని యాత్ర ముందు నడిచారు. డప్పు కళాకారుల విన్యాసాలతో అంతిమయాత్ర కొనసాగింది. హిందూ సంప్రదాయం ప్రకారం గ్రామ శివారులోని స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. మహేష్ తన తండ్రి మృతదేహానికి చితిపెట్టి కన్నీటితో వీడ్కోలు పలికారు.




ప్రముఖుల నివాళి:



మండలంలోని సుంకెనపల్లి గ్రామానికి చెందిన గుండ్రాంపలి - 2 ఎంపిటిసి మర్రి వెంకటేశం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్‌లు ఆదివారం పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అదే విధంగా సర్పంచ్‌లు కక్కిరేణి బొ ందయ్య, రత్నం పుష్పమ్మ నర్సింహ, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు పెద్ద బోయిన సత్తయ్యయాదవ్, మండల కోఆప్షన్ మోసిన్, ఎంపిటిసి సభ్యురాలు దుబ్బ పద్మకుమారస్వామి, ఉపసర్పంచ్ బాతరాజు రవీందర్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ ఆవుల నాగరాజు యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, మాజీ ఎంపిటిసి కోయగూర నర్సింహ, ఉత్సవ కమిటీ చైర్మన్ చెరుకు మధుసూదన్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్, గంగాపురం ఊశయ్య, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పంతంగి మదనాచారి, మారగోని శివశంకర్‌గౌడ్, వివిధ పార్టీల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల నివాళి:

గుండ్రాంపల్లి - 2 ఎంపిటిసి మర్రి వెంకటేశం మృతి పట్ల టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్ గ్రామంలోని ఆయన నివాసానికి పార్టీ నాయకులతో కలిసి వెళ్లి పార్థీవదేహాన్ని సందర్శించారు. పార్థీవదేహంపై పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. దహన సంస్కారాల నిమిత్తం రూ. 10 వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు.



అనంతరం కుటుంబ సభ్యులు నిర్వహించిన అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు. ఈ కార్యక్రమంలో డిసిసి నాయకులు ఆవుల యాదయ్య, కక్కిరేణి నర్సింహ, గంగాపురం ఊషయ్య, దుబ్బల యాదయ్య, కొత్త నర్సింహ, వర్ధనం సురేష్, ఆవుల శంకరయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు బాతరాజు సాయికుమార్, మహేష్, షబ్బీర్, ప్రవీణ్, మహేష్, శేఖర్, సాయి, యూసుఫ్, నక్షత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునగౌడ్‌కు బిఆర్ఎస్ నాయకుల నివాళి

చిట్యాల రూరల్, మే 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని పేరేపల్లి గ్రామ సర్పంచ్ అంతటి వెంకటేశంగౌడ్ సోదరుడు అంతటి నాగార్జునగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం మృతుని నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మకు మండలంలోని పలువురు బిఆర్ఎస్ నాయకులు హాజరై నాగార్జున చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. నివాళులర్పించిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మండల ఆర్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అద్దెల లింగారెడ్డి, సర్పంచ్‌లు జనగాం రవీందర్‌గౌడ్, అద్దెల నర్సిరెడ్డి, ఎంపిటిసి వడ్డేపల్లి లక్ష్మయ్య, సీనియర్ నాయకులు బట్టు ఐలేష్, ఏర్పుల పరమేష్, మురళి, బూరుగు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెలిమినేడు పెద్ద చెరువులో చేపలు మృతి

చిట్యాల రూరల్, మే 7 ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని పెద్ద చెరువులో సుమారు ఐదు టన్నుల చేపలు మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులోని పెద్దచెరువులో గత 30 ఏళ్లుగా మత్స్యకారులు చేప పిల్లలను పోసి జీవనం సాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మత్స్యకారులకు రాయితీపై అందజేసిన చేప పిల్లలను ఈ చెరువులో వదిలారు. ఆదివారం ఉదయం పలువురు పెద్ద చెరువు వద్దకు వెళ్లగా చేపలు మృతి చెందడం గమనించి వెంటనే మత్స్యకారులకు సమాచారం అందించారు. మత్స్యకారులు హుటాహుటిన చెరువు వద్దకు వెళ్లి చూడగా చేపలు మృతి చెంది ఉన్నాయి. వీటి విలువ సుమారు రూ. 10-15 లక్షలు వరకు ఉంటుందని పేర్కొన్నారు. వెలిమినేడు చుట్టుపక్కల రసాయన పరిశ్రమల నుండి వచ్చిన వ్యర్థ రసాయనాలను చెరువులో కలపడం ద్వారానే చేపలు మృతి చెందాయని, పలువురు గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి పెద్ద చెరువులో రసాయన వ్యర్థాలు వదలడంతోనే చేపలు మృతి చెందాయని మరికొందరు ఆరోపిస్తున్నారు. గత సంవత్సరం కూడా ఇలానే గ్రామంలోని జమ్మికుంట చెరువులో రసాయనాలు వదలడంతో సుమారు మూడు టన్నుల చేపలు చనిపోయాయని, ప్రతి సంవత్సరం ఇదే విధంగా జరుగుతుందని స్థానిక అధికారులకు, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మత్స్యకారులు వాపోతున్నారు. ఈ ఘటనకు కారకులైన వారికి శిక్షించి తమను ప్రభుత్వమే ఆదుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు.

## జిల్లాలోని యువత, విద్యార్థులకు అండగా ఉంటా

నల్లగొండ టౌన్, మే 7 ప్రభాతవార్త



ఉమ్మడి జిల్లాలోని విద్యార్థులకు, యువతకు అండగా ఉంటానని గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు అధ్యక్షుడు గుత్తా అమిత్‌రెడ్డి స్పష్టం చేశారు. కాంపిటీటివ్ పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్న విద్యార్థుల కోసం నల్లగొండ యువతరం యాప్‌ను మహాత్మ గాంధీ వైస్ ఛాన్స్‌లర్ సిహెచ్. గోపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. గూగుల్ ప్లే స్టోర్‌లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకుంటే నయా పైసా ఖర్చు లేకుండా ఇంట్లోనే ఉంటూ ఏడాది పాటు ఉచితంగా ఆన్‌లైన్‌లో క్లాసులు వినవచ్చని అమిత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్లు పడుతున్నాయని, ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. నవతరం యాప్ఫ్ట్ 57 రకాల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలతో పాటుగా రాష్ట్ర స్థాయి కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు ఉపయోగపడే వీడియో క్లాసులు ఉంటాయని యాప్ రూపకర్త చక్రవర్తి తెలిపారు. ఇంగ్లీష్, తెలుగు భాషల్లో ఆన్‌లైన్ క్లాసులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, యామా దయాకర్, అయితగాని స్వామి, బషీరుద్దీన్, కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి, హరికృష్ణ, శ్రీనివాస్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## నేడు జరిగే ప్రియాంక గాంధీ సభను జయప్రదం చేయండి

తిరుమలగిరి 07 ప్రభాతవార్త



హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నిర్వహిస్తున్నంన నిరుద్యోగ నిరసన ర్యాలీ సభను విజయవంతం చేయాలని తిరుమలగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.నరేష్ అన్నారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి హాజరవుతున్న సభకు తిరుమలగిరి మండలం నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఆదివారం నాడు ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిదేండ్ల కాలంలో నిరుద్యోగులను మోసం చేస్తుందని ఆయన కోరారు.అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## బతుకమ్మ చీరలు వడ్లపై కప్పడానికి అవసరమచ్చాయి

తిరుమలగిరి 07 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని ఐకెపి కేంద్రం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచు బతుకమ్మ పండుగ కానుకగా బహుకరించిన బతుకమ్మ చీరలు రైతులు వడ్లపై కప్పుకుంటున్నారు. ఆ చీరలను కట్టుకోవడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో ఆకాల వర్షాలకు వడ్లపై కప్పుకోవడానికి అవసరం వస్తున్నాయని పలువురు రైతులు తెలిపారు.

## బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

నల్లగొండ టౌన్, మే 7 ప్రభాతవార్త



బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి సునీల్ బన్సల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో నల్లగొండ పార్లమెంట్ ప్రవాస్ యోజన లోక్‌సభ సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి మంచి వాతావరణం ఉందన్నారు. నల్లగొండ పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకోవాలని, నరేంద్ర మోదీ 9 సంవత్సరాల పాలన పూర్తి అయిన సందర్భంగా గడప గడపకు బిజెపి పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, బొబ్బా భాగ్యరెడ్డి, మాదగోని శ్రీనివాస్‌గౌడ్, ఆర్. ప్రదీప్‌కుమార్, గోలి మధుసూదన్‌రెడ్డి, సినీ నటి కవిత, నూకల నర్సింహారెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, పాలకూరి రవిగౌడ్ పాల్గొన్నారు.

# కవులను ప్రోత్సహించేందుకు సరికొత్త కసరత్తులు

**మోత్కూరు, ప్రభాతవార్త :**


మోత్కూరు ప్రజాభారతి సాహితి సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం స్థానిక సాయిబాబా ఆలయంలో వెన్నెల పందిరి అనే ఒక నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ పోరెడ్డి రంగయ్య మాట్లాడుతూ.. కవులు తమ రచనలను వినిపించడంతోపాటు వాటి మీద సీనియర్ కవులు సమీక్ష చేసి అందులోని లోటుపాట్లను వివరించడం వల్ల ఎంతోమంది నూతన కవులు తయారవుతారని, అలాగే తమ కవిత్వంలోని లోటుపాట్లను తెలుసుకొని ఆ కవి మరింత నాణ్యమైన కవితలు అందిస్తారని అన్నారు. ప్రతి నెల పున్నమి రోజు సాయంత్రం నిర్వహించే ఈ కార్యక్రమంలో 12 నెలల తదుపరి అందులో పాల్గొన్న కవులు అందరి కవితలతో ఒక కవిత సంకలనాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమం కవులను తయారు చేసేందుకు తోడ్పతుందని వివరించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రముఖ సినీ గీత రచయిత అభినయ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మోత్కూరు ప్రజాభారతి చేపట్టుతున్న ప్రతి కార్యక్రమం ఎంతో ప్రముఖంగా ప్రాధాన్యం కలిగి



బ్రాహ్మణ పెళ్లి అమ్మయాది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెండెం సత్యనారాయణ, ప్రజాభారతి అధ్యక్ష కార్యదర్శులు దేవినేని అరవిందరాయుడు, గుమిడెల్లి వెంకన్న, ప్రధాన సలహాదారు ఎస్.ఎన్.చారి, పూర్వ అధ్యక్ష కార్యదర్శులు టి.ఉప్పలయ్య, కే.మహేందర్, టి.మనోహరాచారి, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వాస్తు అవార్డు గ్రహీత పబ్బోజుకు సన్మానం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణసాయి మందిరంలో పూజా కార్యక్రమంలో ఉత్తమ వాస్తు అవార్డు గ్రహీత ఆధ్యాత్మికవేత్త పబ్బోజు శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన పూజల్లో పాల్గొన్న భక్తులు, చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతన ప్రతి వ్యక్తిలో ఉండాలని, అప్పుడే మానసిక ప్రశాంతత, ఆరోగ్యం ఉంటుందని, సమస్యలు దరి చేరవని ఆయన అన్నారు. అనంతరం రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు బిర్రు సుదర్శన్‌లు చేనేత శాలువాతో సత్కరించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో కొనసాగుతున్న సేవా ఆధ్యాత్మిక విశేష కార్యక్రమాల పట్ల ఆయన ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఆలయంలో నిర్వహిస్తున్న భక్తి సేవా కార్యక్రమాలతో గ్రామ ప్రజలు గ్రామం ఎంతో సుభిక్షంగా ఆరోగ్యంగా కొనసాగుతుందని అన్నారు. ఆలయంలో కొనసాగుతున్న పూజలకు భక్తులు మరింత సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

## ఘోర రోడ్డు ప్రమాదం .. ప్రమాదంలో ఒకరు మృతి

### -వివరాలు వెల్లడించిన ఎస్సై రామకృష్ణారెడ్డి

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్సై రామకృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆలేరు నుండి జమ్మాపురం గ్రామానికి బైక్‌పై వెళ్తున్న భువనగిరి మండలం జమ్మాపురం గ్రామానికి చెందిన చిన్నబతిని రాజేష్ తండ్రి బాలస్వామి, తన నాన్నమ్మ అయిన చిన్నబతీని దుస్తెనమ్మలు శనివారం రాత్రి 11 గంటలకు బైక్‌పై వెళ్తుండగా వంగపల్లి గ్రామ శివారులో రోడ్డు రిపేరు ఉండడంతో బైక్ స్లో చేయగా వెనకాలే వస్తున్న టీఎస్08జీఎన్6723 నెంబరు గల బ్రెజ్జ కారు అతి వేగంగా వచ్చి బైక్‌ను ఢీ కొట్టడంతో దుస్తెనమ్మకి గాయాలు కాగా, చిన్నబత్తిని రాజేష్ తలకు తీవ్ర గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. రాజేష్ తండ్రి చిన్నబత్తీని బాలస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె ఆగదు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె ఆగదని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరవధిక సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కారోబర్లు, బిల్ కలెక్టర్లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శిగా ప్రత్యేక హోదా కల్పించి కనీస వేతనం రూ.21,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజలు ఓటుకు నోటును బహిష్కరించాలి

**వలిగొండ ప్రభాతవార్త:**



రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఓటుకు నోటు తీసుకోకుండా బహిష్కరించాలని తెలంగాణ క్రాంతిదల్ జిల్లా అధ్యక్షుడు దుర్గం శంకర్‌యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలోఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ప్రజలు డబ్బులు తీసుకోవడం వల్ల ప్రజలకు ఉచిత విద్య, ఉచిత వైద్యానికి దూరమవుతున్నారని, డబ్బుల ఆశతో ప్రజలు ఆత్మ గౌరవం కోల్పోతున్నారని, నాయకులను ప్రశ్నించే వ్యవస్థ కోల్పోయి బానిసలుగా మిగులుతున్నారని అన్నారు. ఓటుకు నోట్ వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో తెలంగాణ క్రాంతిదల్ ఆధ్వర్యంలో అవగహన సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పృధ్వరాజ్, జక్కల మత్స్యగిరి, తోటకూర రవి, శ్రీకాంత్, నవీన్, మధు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్న బీర్ల ఐలయ్య

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో ఆదివారం జరిగిన దుర్గమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విరతోపాటు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. బీర్ల ఐలయ్యకు శాలువాతో సత్కరించి పండుగలో పాల్గొన్న సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

**నూతనకల్ 07 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పసుల రవి యాదవ్ కూతురు, కుమారుని నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదివారం హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జడ్పిటిసి కందాల దామోదర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డినేటర్ రజాక్, నాయకులు లింగయ్య, సురేందర్‌నాయక్, శంకర్ నాయక్, ఎంపిటిసి రజిత లింగరాజు, రాములు, సైదిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు అంజయ్య, రాజురెడ్డి, కృష్ణ, శ్రీరామ్‌రెడ్డి, మల్లికార్జున్, వెంకటేశ్వర్లు, శరత్, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పడాల శ్రీనివాస్

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



మండలంలోని చిన్న లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన బొల్లు నరసింహా యాదవవ్, నానమ్మ బొల్లు రాజమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ ఆదివారం రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, న్యాయవాధి పడాల శ్రీనివాస్, రేణిగుంట భాస్కర్, ఒగ్గు బిక్షపతి, దుబ్బాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపు జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించే పంచాయతీ కార్యదర్శుల ధర్నాను విజయవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ కోరారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె పదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ధర్నాకు జిల్లాలోని 358 మంది జిల్లా పంచాయతీ కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, చంద్రమౌళి, మహేష్, సందీప్‌రెడ్డి, సాయికుమార్, నాగరాజు, లాలయ్య, అల్తాఫ్, సోమయ్య, బాలరాజు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన శివరాత్రి ప్రభాకర్ కుమారుడైన శివరాత్రి నరేష్ నిన్న బావిలో పడి మృతి చెందాడు. వారి కుటుంబానికి గ్రామ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని ఆదివారం కటుంబ సభ్యులకు అందజేశారు.

# బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం

త్రిపురారం,7మే, ప్రభాతవార్త:

బొ్రాయిపాలెంలో వేంచేసి ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీదేవిభూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి.ఈ నెల 3వ తేదినుండి 7వ తేదీవరకు శ్రీమాన్ చెరుకుపల్లి కిరణ్‌కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వామి సంజయ్ త్రిపాఠజ నేతృత్వంలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా వేద పండితులు అశేష భక్త జనకోటి సమక్ష ంలో ఆధ్యాంతం భక్తిభావంతో నిర్ణిత సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ప్రధాన ఘట్టాలైన మహాపూర్ణాహుతి,చక్రస్నానం, వసంతోత్సవం తదితర కార్యక్రమాలను ్య సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు.భక్తుల భక్తిపారవశ్యాలమద్య కార్యక్రమాలను ఆధ్యంతం తిలకించారు. 108కలశాలతో అభిషేక కార్యక్రమం పంచామృతాలతో మూలవిరాట్, దేవతామూర్తులను అభిషేకించి , నివేదన , సప్తావరణం,ధ్వజాహరోహణం, ఏకాంతసేవ, మంగళశాసనం,ఆచార్య ఋత్విక్ సాన్మానం, ఆశీర్వచనంతో పాటు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. లోక కళ్యాణార్థం నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాల ప్రతిఫలం సకలజనులకు అందాలని వేదపండితులు ప్రవచించారు. ఈ సందర్భంగా స్వామివారి సేవా కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులతో పాటు పురప్రముఖులు మాశెట్టి మట్టయ్య, గుండ్లపల్లి వెంకట్‌రెడ్డి, యాద నరసింహారావు, పేలపోలు సత్యనారాయణ, కాంతారెడ్డి, మాశెట్టి సత్య నారాయణ, కొండూరు శ్రీ నిఆస్, గుండ్లపల్లి బెనర్జీ, కలకొండ బ్రహ్మం, కొండూరు నరేష్, సారెడ్డి సైదిరెడ్డి, అంబటి నాగిరెడ్డి, గుడిపాటి నాగయ్య, తదితరులు ఉన్నారు.



**మహాన్నదాన ప్రసాద వితరణ :**

బ్రహ్మోత్సవాల సందర్భంగా మ ండల పార్టీ అధ్యక్షులు బహునూతల నరేందర్,ఎంపిటిసి బహునూతల రమాదేవి దంపతుల సహకారంతో నిర్వహించిన అన్నదాన ప్రసాదవితరణ కార్యక్రమాన్ని బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బహూతల నరందర్ , ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు, భక్తులతో కలిసి ప్రారంభించారు.

# విఓఏల సమస్యలను పరిష్కరించాలని తిప్పర్తిలో మట్టిపని చేస్తూ నిరసన

తిప్పర్తి, మే 07, ప్రభాతవార్త:

ఐకేపి విఓఏల సమస్యలను పరిష్కరించాలని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం రూ. 26వేలు నిర్ణయించాలని సిఐటియు మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తిప్పర్తి మండల కేంద్రంలో విఓఏ 21వ రోజు సమ్మెలో భాగంగా మట్టి పనిచేస్తూ రోడ్డు చదును చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి పనికి పోయిన వారికి ఈరోజుల్లో 500 నుండి 800 రూపాయలు వేతనం పడుతుందని ఆ వేతనంతో ఇల్లు ఎలా గడుస్తుందని అన్నారు. వెంటనే ప్రభుత్వం కార్మికుల దీర్ఘకాలికంగా పెండిగ్‌లో ఉన్న ఐకెపి విఓఏల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరవదిక సమ్మె చేస్తున్న సమ్మెకు పూర్తిగా మద్దతు తెలియజేయటం జరిగింది వెంటనే విఓఏల సమస్యలను పరిష్కరించాలని ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని విఓఏలను సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి యూనియన్లతో చర్చలు జరిపి వారి డిమాండ్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో



సిఐటియు మండలనాయకులు మంత్రాల మంగమ్మ, విఓఏ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎలుక కోటిరెడ్డి, లెంకల వసంతమల్లయ్య, రుమానా, సామ్రాజ్యం, అనిత, సైదులు, శృతి స్రవంతి, రేణుక, నాగమ్మ, నాగరాజు, అశ్విని, వసుమతి సైదులు సువర్ణ, రమణ జయమ్మ, యాదమ్మ జయమ్మ కాసింబి పుష్ప లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగు నిరసన ర్యాలీని దిగ్విజయం చేయాలి

కట్టంగూర్, మే 7 ప్రభాతవార్త

హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో ఈనెల 8వ తేదీన జరిగే నిరుద్యోగ నిరసన గర్జనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నకిరేకల్ నియోజకవర్గ పీసీసీ పరిశీలకులు మర్రి నిరంజన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కట్టంగూర్‌లో కాంగ్రెస్‌పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిరుద్యోగ నిరసన గర్జనకు ఏఐసీసీ కార్యదర్శి ప్రియాంకాగాంధీ హాజరుకానున్నట్లు తెలిపారు. నిరుద్యోగులు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో సభకు తరలిరావాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. మోసపూరిత హామీలతో పాలన సాగిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే నిరుద్యోగులకు, రైతులకు,అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. అనంతరం నిరుద్యోగ నిరసన గర్జన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది సుక్కయ్య, కేతేపల్లి పీఏసీఎస్



చైర్మన్ బోళ్ళ వెంకట్ రెడ్డి, కేతేపల్లి ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్, మాజీ ఎంపీపీ రెడ్డిపెల్లి వెంకటమ్మసాగర్, కౌన్సిలర్ గాజుల సుకన్య, జిల్లా కార్యదర్శి మాద లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెరుకు యాదగిరి, నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, ఎరుకల లక్ష్మీనారాయణ, కాపుగంటి గోపి, కొంపెల్లి యాదయ్య, పొడిచేటి శ్రీకాంత్, కాపుగంటి నరేష్, బండారు ఆనంద్, గోగికార్ చంద్రశేఖర్,ఉపేందర్,ఆకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్‌పితోనే పేదలకు న్యాయం

మేళ్ళచెరువు మే 7 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో ఆదివారం బిఎస్‌పి మండలశాఖ సమావేశంలో ముఖ్య నాయకులు మహంకాళి రాజు, మంద రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఎస్‌పి ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలోనే పేదలకు మేలు జరుగుతుందని, ప్రతి ఒక్కరు బిఎస్‌పికి మద్దతు పలకాలని కోరారు. నేడు హైద్రాబాద్‌లో తెలంగాణ భరోసా సభలో భారీ సంఖ్యలో పాల్గొనేందుకు తరలివెళుతున్నామని అన్నారు. బిఎస్‌పి పార్టీ విధానాలగురించి సుదీర్ఘంగా వివరించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో అభిలాష్, ప్రవీణ్,



నాగరాజు, వెంకటేశ్వర్లు, నాగమణి, నవీన్, సింధు, వీరబాబు, విజయ్‌తోపాటు అన్ని గ్రామాల బిఎస్‌పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోటెత్తిన కళ్లేపల్లి

దామరచర్ల మే 7 ప్రభాతవార్త

మండలంలోని కళ్లేపల్లి గ్రామంలో గిరిజనుల ఆరాధ్యదైవంగా ప్రసిద్ధిచెందిన కళ్లేపల్లి బంగారు మైసమ్మ జాతర సందర్భంగా ఆదివారం రెండు తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ప్రతి రెండేళ్లకొకసారి ఆనవాయితీగా జరిగే జాతరకు గిరిజన సాంప్రదాయబద్ధంగా, హిందు సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగే జాతరలో ఆదివారం అత్యంత కీలకం కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు తండోపతండాలుగా తరలివచ్చారు. కోరిన కోర్కెలు నెరవేరిన భక్తులు అమ్మవారికి బోనాలు,మొక్కులుచెల్లించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు నాయకులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి ఆధ్వర్యంలో నూతన చైర్మన్ బాష్యనాయక్ పర్యవేక్షణ లో భక్తులకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

# బోనమెత్తిన దామరచర్ల

దామరచర్ల మే 7 ప్రభాతవార్త

మండలకేంద్రమైన దామరచర్లలో ముత్యాలమ్మతల్లి తిరునాళ్ల సందర్భంగా ఆదివారం అమ్మవారికి బోనాలు సమర్పించారు. వారం రోజులపాటు జరిగిన జాతరలో భాగంగా కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ఆరాధించే ముత్యాలమ్మ అమ్మవారికి గ్రామంలోని ప్రతి ఇంటి నుండి నైవేద్యాలను వండుకొని బోనాలు సమర్పించారు. ముఖ్యంగా ఎర్రనామ కాలనీనుండి భారీ కోలాట బృందాలతో మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించడం భక్తజనాన్ని ఆకర్షించింది. అనేక సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాంఘిక నాటికలు, మ్యూజికల్ నైట్‌లతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# ప్రశాంతంగా నీట్ పరీక్ష

నేరేడుచర్లటౌన్ మే 7 ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా ఎంబిబిఎస్, బిడిఎస్ కోర్సులలో ప్రవేశాలకోసం జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటి, ఎంట్రన్స్ టెస్ట్‌లో భాగంగా నేరేడుచర్ల మండలం చిల్లేపల్లిలోని వివిఆర్ స్కూల్‌లో ప్రశాంతంగా జరిగింది. మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5.20 ని.వరకు నిర్వహించిన ఈ పరీక్షకు అభ్యర్థులను గంటన్నర ముందు నుండే పరీక్షకేంద్రాలకు అనుమతించారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను అన్ని తనిఖీలు చేసి పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. నేరేడుచర్ల ఎస్‌ఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్త్ నిర్వహించారు

# ఉపాధి హామీచట్టాన్ని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర

నేరేడుచర్లరూరల్ మే 7 ప్రభాతవార్త

పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీను ఆరోపించారు. ఆయన ఆదివారం నేరేడుచర్ల మండలం ఫత్తేపురం గ్రామంలో



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ వామపక్షాల పోరాట ఫలితంగా పార్లమెంట్ ఆమోదించిన అటవీ హక్కులచట్టం,గ్రామీణ ఉపాధి హామీ చట్టాలను అమలు చేయకుండా మోదీ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా పోడు, సాగుదారులుగా ఉన్న ఆదివాసీ గిరిజనులకు, ఇతర పేదలకు భూమి హక్కు పత్రాలు ఇవ్వకుండా కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతుందని ఆరోపించారు. గ్రామీణ ఉపాధి హామీనిధులను ప్రతి సంవత్సరం కేటాయించిన రూ. లక్ష కోట్ల నుండి రూ.60వేల కోట్లకు బడ్జెట్ కుదించిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బుడిగె ధనుంజయగౌడ్, సిపిఎం నాయకులు మచ్చ సోమయ్య, మడుపు దేవయ్య, వెంకన్న, రాములు, లచ్చమ్మ, సైదమ్మ, వెంకటమ్మ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల వాసుల చిరకాల వాంఛ నెరవేరనుంది

## నార్కట్‌పల్లిలో జూనియర్ కళాశాల ఏర్పాటువచ్చే విద్యాసంవత్సరం నుండి తరగతులు ప్రారంభం

నార్కట్‌పల్లి, మే 7 ప్రభాతవార్త

నార్కట్పల్లి మండల వాసులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు వచ్చే విద్యాసంవత్సరం నుండే ప్రారంభించనున్నామని నికిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరి విద్యాభివృద్ధికి తన వంతు పూర్తి కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు.ఆదివారం కళాశాల ఏర్పాటుకు అనువైన స్థలంగా పట్టణంలోని ఏఎంఆర్ జూనియర్ కళాశాల భవనాన్ని ఆయన అధికారులు మరియు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు.బాల బాలికల జూనియర్ కళాశాల మంజూరుతో ఈ ప్రాంతం ఇక్కడినుండి వేర్వేరు ప్రాంతాలకు వెళ్ళి అనేక వ్యయప్రయాసలకు ఓర్చి చదువుకోసం వెళుతున్న వారికి ఈ ప్రకటన ఊరట కలిగిస్తుందని ఆయన అన్నారు.వచ్చే విద్యాసంవత్సరం నుండి కాలేజి ప్రారంభమయ్యేలా చర్యలు చచేపట్టినట్లు ఆయన తెలిపారు.ఎంపిసి, బైపిసి, సిఈసి, హెచ్ఈసి కోర్సులతో పాటు రెండు ఒకేషనల్ కోర్సులతో మొదటి సంవత్సరం విద్యాబోధన జరుగుతుందని అన్నారు.నియోజకవర్గం పరిధిలోని చిట్యాల, కట్టంగూరు,నార్కట్‌పల్లి మండల విద్యార్థులు లబ్ధి పొందవచ్చుని అని ఆయన అన్నారు.ప్రస్తుతం మండల కేంద్రంలో ఉన్న బిసి



హాస్టలలో విద్యార్థులకు వసతి అవకాశాలు కూడా కల్పిస్తామని ఆయన అన్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.వచ్చే విద్యాసంవత్సరం కల్లా కాలేజీకి నూతన భవనాన్ని ఏర్పాటు చేసి పపేద విద్యార్థులకు ప్రభుత్వ విద్యను మరింత చేరువ చేస్తామని ఆయన తెలిపారు.కళాశాల మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, విద్యాశాఖామాత్యులు సబితా ఇంద్రారెడ్డి, మంత్రులు కేటీఆర్, జగదీష్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెట్టోద్దు

## పలువురు రైతుల ఆవేదన

తిరుమలగిరి 07 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఇబ్బంది పడోద్దని ఐకెపి, పిఏసిఎస్ కేంద్రాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర ఇవ్వాలనే ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమం మధ్య దళారుల వల్ల నీరు గారుతుంది. తుంగతుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలతో పాటు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులు కోనుగోలులో ఆలస్యం జరుగుతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెంటర్ల వద్ద దాదాపు నెల రోజున నుండి ధాన్యం పోసి నేటి వరకు కాంటాలు వేయకపొవడం శోచనీయమంటున్నారు. దీనికి తోడు ఈ సంవత్సరం వడగండ్ల వర్షాలు పలుమార్లు వచ్చి మరోక విధంగా నష్టపరుస్తున్నాయి. ఇప్పటికే కొంత మంది ధాన్యం తడిసి మొలకెత్తిన సంఘటనలు చాలా ఉన్నాయి. కాంటాలు అయిన లోడింగ్ కాకపోవడంతో తడుస్తున్న సంఘటనలు కూడా ఎదురవుతున్నాయి. తిరుమలగిరి మండలంలో ఐకెపి, పిఏసిఎస్ కేంద్రాల వద్ద రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి సౌకర్యం, టెంట్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికి ఏ ఒక తాడ కూడా టెంట్లు



కనిపించకపొవడంతో పాటు మంచినీటీ సౌకర్యం కూడా ఏర్పాటు చేయలేదని రైతులు వారి సోంత బాటిళ్లలో వాటర్ తెచ్చుకుంటున్నామని తెలిపారు. అధికారులు ధాన్యం కాంంటాలు వేగవంతంగా వేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని అధికారులు, పాలకులు చెప్పుతున్నప్పటికి అవేమి కనపడడం లేదు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు 20 రోజులు గడుస్తున్నప్పటికి ఒక్కో కేంద్రం వద్ద రోజుకు ఒక్కోక్క లారీ మాత్రమే వెళ్తుందని పలువురు రైతులు తెలిపారు. మండలంలో ఉన్న ధాన్యం కోనుగోలు కేంద్రాల నుండి రోజుకు రెండు నుంచి మూడు లారీలు అవసరమున్నప్పటికి కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల సెంటర్ల వద్దే ధాననయం ఆగుతుందని పలువురు రైతులు తెలిపారు. డ్రైవర్లు తమకు బత్తా రూపకంగా బస్తాకు రూ.2 చెల్లిస్తేనే లోడింగ్ చేసుకుంటామని లేదంటే ససేరా అన్న సంఘటనలు కూడా ఉన్నాయి. తిరుమలగిరి మండల తహసీల్దార్ చొరవ తీసుకోని లారీ కాంట్రాక్టర్‌తో మాట్లాడిన తర్వాత బస్తాకు రూపాయి చొప్పున తీసపుకోని లోడింగ్ చేస్తున్నారు. రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పుతూనే అదును దొరికినప్పుడు నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఐకెపి కేంద్రాల్లో అమ్మడానికి బదులు మార్కెట్ యార్డులో అమ్ముకోవడమే మేలని పలువురు రైతులు తెలిపారు.

# తడిసి మొలకెత్తిన ధాన్యానికి మద్దతు ధర చెల్లించాలి

మోత్కూరు, ప్రభాతవార్త :

కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభించకపోవడం వల్ల అకాల వర్షాలు కురిసి ధాన్యం బస్తాలు, ధాన్యపు రాశులు మొలకెత్తిన సందర్భంగా పాటిమల్ల గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులను ఆదివారం సీపీఐ(ఎం) పార్టీ పాటిమట్ల సీనియర్ నాయకులు, ఆల్ ఇండియా వీవర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ వసం శాంతికుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. దేశానికి పట్టేడు అన్నం పెట్టే రైతన్నలు కల్లాల వద్ద పడిగాపులు కాస్తు ఉండడం కడుశోచనీయని, రాశులపై కోప్పే టార్పాలిన్‌లను కూడా సరిగ్గా అందించలేకపోవడం ప్రభుత్వ డొల్ల తనానికి నిదర్శనం అని అన్నారు. ధాన్యపు కల్లాలు ఎత్తు పల్లాలుగా ఉండడంతో ధాన్యం అంతా వరదలో కొట్టుకుపోవడం వల్ల కాపాడుకోలేకపోతున్నారని అన్నారు. మొలకెత్తిన ప్రతి గింజను గిట్టుబాటు ధర చెల్లించి రైతన్నలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు



రాచకొండ కనకయ్య, మండల క మిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, రైతులు శీల అంజమ్మ, నాగపూరి నాగమ్మ, దొండ ఇస్థారి, నాగరాజు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం.....రోడ్డెక్కిన రైతులు

నార్కట్‌పల్లి, మే 7 ప్రభాతవార్త



ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని, దళారులను నమ్మోద్దని తమకు హామీ ఇస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు చేతులుదులుపుకున్నారు,ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అటు కాంటా వెయ్యకపోవడంతో పాటు తూకం వెసి బస్తాలలో నింపిన వాటిని మిల్లులకు తరలించక అకాల వర్షాలకు పూర్తిగా తడిచిపోవడంతో రైతుల ఆవేదన అంతా ఇ ంత కాదు.మండలంలోని అమ్మనబోలు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో గత 10 రోజులుగా లారీలు రాక తూకం వేసి ని ంపిన 2000 బస్తాల ధాన్యం, అదే విధంగా ఇంకా కాంట పెట్టని ధాన్యం అంతా కూడా శనివారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు పూర్తిగా తడిచి పోవడంతో ఆగ్రహానికి గురైన రైతులు ఎంపిటిసి కొంపల్లి సైదులు ఆధ్వర్యంలో రోడ్డెక్కి ధర్నా చేశారు.కాంట వేసిన ధాన్యం ధాన్యం కూడా మిల్లులకు తరలించకపోవడం పట్ల అధికారులు మరియు సిబ్బంది నిర్లక్ష్యానికి ఫలితమని వారు వాపోయారు.వెంటనే అధికారులు స్పందించి మిగిలిన ధాన్యం కూడా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయానలి డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బద్దం రాంరెడ్డి, ఉపసర్పంచ్ జాన్ రెడ్డి, కావటి పరశురాములు, సౌళ్ళ ఎల్లేష్, ఎల్లారెడ్డి మరియు దాదాపు 100 మంది రైతులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు.స్థానిక ఎస్సై విషయం తెలుసుకుని ఘటనా స్థలానికి చేరి అధికారులతో మాట్లాడి వడ్డు నింపిన బస్తాలను పంపిస్తామని రైతులకు హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

## జీపీ కార్యదర్శుల జీవితాలతో ఆటలాడుతున్న ప్రభుత్వం

రాజాపేట ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన వ్యాఖ్యలకు కట్టుబడి వెంటనే న్యాయమైన ఐదు ప్రధాన డిమాండ్లను అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. రాజాపేటలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద జరిగే సమ్మెకు మద్దతు పలుకుతూ ఆయన మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల జీవితాలతో ఆటలాడొద్దని హితవు పేలికారు. ఈ సందర్భంగా ప్లకార్డులు ధరించి నల్ల బ్యాడ్జీలతో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నినాదాలు చేశారు. జేపీఎస్‌లను రెగ్యులర్ చేస్తూ నాలుగు సంవత్సరాల ప్రొబిషనరీ కాలాన్ని కూడా లెక్కింపు చేయాలని, ఓపీఎస్‌లను జేపీఎస్‌లను రెగ్యులర్ చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్‌ను నిర్ధారించి ప్రకటించాలని, విధి నిర్వహణలో మరణించిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి కారుణ్య నియామకాలను వర్తింపజేయాలని, జీవో 317 వల్ల నష్టపోయిన కార్యదర్శులకు న్యాయం చేస్తూ పరస్పర, స్పోజ్ బదిలీలు చేపట్టాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం ఇతర సిపిఐ నాయకులు పాల్గొన్నారు.